తెలుగు దినపత్రిక

https://aksharagalam.com

# అక్షరగళం

నిజం.. నిర్భయంగా

బుద్ధం శరణం గచ్ఛామి!



హైదరాబాద్ | గురువారం 19-02-2026 పేజీలు 8 /aksharagalam.com సంపుటి : 14 సంచిక : 2 వెల : 3/-

# ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026

భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

కంప్యూటింగ్ పరకరాలకు క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన

డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా దృష్టి

స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి పారిశ్రామిక క్లస్టర్లు

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఎపి ప్రభుత్వం



**గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు.**

న్యూఢిల్లీ: అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు సమీప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ - ఏఐ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు.. క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న కృత్రిమ మేథస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరుగుతున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం చంద్రబాబు హాజరై.. తన అభిప్రాయాలను పంచుకు న్నారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి పాల్గొన్నారు. సమీప భవిష్యత్‌లో అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందని చెప్పుకొచ్చారు. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు.

ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు.

## లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు దుర్మార్గాలు

నెయ్యిలో జంతువుల కొవ్వు కలసిందని దుష్ప్రచారం

మండలిలో చర్చకు ఎందుకు వెనక్కి పోయారు

చంద్రబాబు లాగా షాస్ వేసుకుని ఫోటోలు పట్టుకోలే

కూటమి నేతల తీరుపై మండిపడ్డ విపక్షనేత బొత్స



2లో..

దేవుడిని అవమానించారని ఊగిపోయిన జనసేన, బీజేపీ ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు? చంద్రబాబు బూట్లు వేసుకుని దేవుడి ఫోటోను పట్టుకున్నది మీకు కనిపించడం లేదా?. మేం దేవుడి ఫోటోలను సభలో చెప్పలతో పట్టుకున్నట్లు నిరూపించండి.

## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం

సిట్ నివేదికపై అధ్యయనానికి ఏకసభ్య కమిషన్

ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం



2లో..

## బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం

వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం

హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ పక్రియ పర్యవేక్షణ

సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం

న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్లు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు వేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం.



2లో..





2లో..

## మండలిలో వైసిపి మహాపచారం

చెప్పలు, షూస్ వేసుకుని దేవుడి ఫొటోల ప్రదర్శన

మండలి చైర్మన్ ఛాంబర్ ముందు కూటమి నేతల నిరసన



2లో..

## తొందరేమీ లేదు..అన్నింటికీ మూల్యం తప్పదు

తన ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించిన అంబటి



2లో..

## పోలీస్ క్రీడలు ప్రారంభించిన మంత్రి అనిత

పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని వెల్లడి

## దేవాదుల మోటర్లు ఎందుకు ఆగిపోయాయి



2లో..

పంటుల ఎండుతున్నా ఎందుకు పట్టించుకోరు

రైతుభరోసాపై ఇంకా తాత్సారం ఎందుకు

దేవాదుల పంప్‌హౌజ్ వద్ద మీడియాతో హరీష్ రావు

గతంలో మంత్రులు వచ్చి మోటార్లు ప్రారంభిస్తామని చెప్పి.. చివరకు ప్రారంభించకుండా వెళ్లారని దుయ్యబట్టారు. రైతులపై పగబట్టారా..?, కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని ఆగ్రహం

## హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం

ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఎఐ

ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సిఎం రేవంత్ రెడ్డి



ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు.

న్యూఢిల్లీ: గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్శిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు.

మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేథస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చు కోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు.



## ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రిపాలు

మెదక్: జిల్లాలోని రేగోడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది. దాంతో పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురి కావడంతో ప్రభుత్వం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం గుడ్డు కూర తిన్నారు. అయితే అదే గుడ్డు కూరను రాత్రికి పులుసగా తయారుచేసి విద్యార్థులకు వడ్డించినట్లు తెలుస్తోంది. తద్వారా 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం పది విద్యార్థులు తిరిగి కోలుకున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు.

# లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు దుర్మార్గాలు

అమరావతి:చంద్రబాబు దేవదేవుడి ప్రసాదంపై నిందారోపణలు చేశారని.. లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారానికి దిగారని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. శుక్రవారం ఆయన శాసన మండలి మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. తన స్వలాభం కోసం తమ సంస్థలకు నెయ్యి టెండర్లు ఇప్పించుకోవడం కోసం అసత్యాలు చెప్పారన్నారు.సీబీఐ ఇచ్చిన రిపోర్టులో చాలా విషయాలు బయటికి వచ్చాయని.. హెరిటేజ్‌తో ఒప్పందం చేసుకున్న ఇందాపూర్ డెయిరీ నెయ్యిని సరఫరా చేసింది. 2015-19 మధ్య కల్తీ నెయ్యిని సరఫరా చేసినందుకు ఇందాపూర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక ఇందాపూర్‌ను బ్లాక్ లిస్ట్ నుంచి తప్పించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు ట్యాంకర్లను వెనక్కి పంపారు. అవే ట్యాంకర్లను దాచి మళ్లీ వినియోగించారు. గోవిందా కూటమి నేతలకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని కోరాం. సభలో చర్చించమని కోరామని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. సభలో టీడీపీ మంత్రులు అవాకులు, చవాకులు మాట్లాడారు. టీడీపీ నేతలకు కావాల్సింది స్వామివారి ఔన్నత్యం పెంచడం కాదు. కూటమి నేతలకు కావాల్సింది రాజకీయం. మీకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా చర్చకు రండి. చెప్పులు, బూట్లు వేసుకుని మేం దేవుడి ఫోటోలను పట్టుకుని ఉన్నట్లు నిరూపించండి. కెమెరాలు ఉన్నాయిగా మీకు వీలైతే ఆధారాలు చూపించండి. టీడీపీ నేతల వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. సభలో మేం ప్రదర్శించిన పేపర్లను నేనే స్వయంగా కలెక్ట్ చేసి టేబుల్ మీద పెట్టా. చంద్రబాబు లాగా మేం వేంకటేశ్వరస్వామి ఫోటోలను బూట్లు వేసుకుని పట్టుకోలేదు. వాళ్లలాగా మాది నీచబుద్ధి కాదు. దేవుడిని అవమానించారని ఊగిపోయిన జనసేన, బీజేపీ ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు? చంద్రబాబు బూట్లు వేసుకుని దేవుడి ఫోటోను పట్టుకున్నది మీకు కనిపించడం లేదా?. మేం దేవుడి ఫోటోలను సభలో చెప్పులతో పట్టుకున్నట్లు నిరూపించండి. దేవుడి ఫోటోలను చించి, విసిరేశారని మాట్లాడుతున్నారు. మేం ఫోటోలను చించినట్లు రుజువు చేయండి. దేవుడిని రాజకీయాల్లోకి లాగింది చంద్రబాబు, పవన్, కూటమి నేతలు. దేనికి సభలో మంత్రులు ఊగిపోతున్నారని మండిపడ్డారు.

# మండలిలో వైసిపి మహాపచారం

అమరావతి: ఏపీ శాసనమండలిలో వైకాపా సభ్యులు చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోలను ప్రదర్శించడాన్ని కూటమి సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఛైర్మన్ ఛాంబర్ వద్ద మంత్రి లోకేశ్ నేతృత్వంలో ఎన్డీఏ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. వైకాపా చేసిన మహాపచారంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవిత, గొట్టిపాటి రవి, రామానాయుడు, కొల్లు రవీంద్ర, కూటమి ఎమ్మెల్సీలు నిరసనలో పాల్గొన్నారు. హిందు మతాన్ని అవమానించారని ఛైర్మన్‌కు మంత్రులు తెలిపారు. ఇలాంటి చర్యను ఛైర్మన్ ఎలా అంగీకరిస్తారని నిలదీశారు. వైకాపా చేసింది తప్పేనని మండలి ఛైర్మన్ మోషేన్ రాజు స్పష్టం చేశారు. వైకాపా సభ్యులను పిలిచి మాట్లాడతానని ఛైర్మన్ తెలిపారు. బహిరంగ క్షమాపణలు చెప్పించి లెంపలేసుకునేలా చేయాలని కూటమి సభ్యులు డిమాండ్ చేశారు. చట్టసభ సాక్షిగా వైకాపా సభ్యులు హిందువుల మనోభావాలు దెబ్బతీశారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. హిందూ మతాన్ని రెచ్చగొట్టేలా వైకాపా ప్రవర్తించిందని మండిపడ్డారు. హద్దులు దాటి ప్రవర్తించి దేవదేవుడు పట్ల మహాపచారానికి పాల్పడ్డారని విమర్శించారు. ప్రతిపక్ష ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరు ఎంతో కలచివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగటం తగదన్నారు. సంయమనం పాటించే కొద్దీ రెచ్చగొడుతున్నారని.. హిందువుల పట్ల వైకాపా విధానం ఇదేనా అని నిలదీశారు. వెంకటేశ్వర స్వామి పట్ల తమ పార్టీ విధానం ఇదేనని జగన్ చెప్తున్నారా..? అని ప్రశ్నించారు. హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పేవరకు విషయాన్ని వదిలిపెట్టమని హెచ్చరించారు. జగన్ డైరెక్షన్‌లోనే వైకాపా ఎమ్మెల్సీలు స్వామి వారిని తీవ్రంగా అవమానించారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మండిపడ్డారు. జనసేన ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. వెంకటేశ్వరస్వామి చిత్ర పటాన్ని నిర్లక్ష్యంగా విసిరేయడం తేలిగ్గా తీసుకునే విషయం కాదని ధ్వజమెత్తారు. జాతి క్షమించరాని నేరానికి వైకాపా సభ్యులు, జగన్ పాల్పడ్డారని భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు దుయ్యబట్టారు. సభ వాయిదా పడగానే వెంకటేశ్వరస్వామి చిత్రపటాలను ప్లకార్డులతో పాటు విసిరేసి వెళ్లారని ఆయన ఆరోపించారు. భారతజాతికి జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంకటేశ్వరస్వామి అంటే ఇంత చులకన భావమేంటని మండిపడ్డారు.

# తొందరేమీ లేదు.. అన్నింటికీ మూల్యం తప్పదు

**తన ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించిన అంబటి**

గుంటూరు: తొందరేమీ లేదు.. అన్నింటికి మూల్యం చెల్లించుకునే సమయం వస్తుందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పర్మిషన్ తీసుకునే నల్లపాడు వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్లాను. టీడీపీ నేతలు కర్రలు, రాడ్లు తీసుకుని నా కారు మీదకు వచ్చారు. టీడీపీ నేతలు కట్టిన ఫ్లెక్సీని చించలేదు. ఇది మంచి సాంప్రదాయం కాదని చెప్పా. గూండాలు 4 గంటల పాటు బీభత్సం సృష్టిస్తే పోలీసులు ఏం చేశారని అంటూ ఆయన ప్రశ్నించారు. పోలీసులు, గూండాలు ఏకమై దారుణంగా ఇంటిపై దాడి చేశారు. ఆ మాట అనడాన్ని నా అంతరాత్మ ఒప్పుకోలేదు.. నేను బాధపడ్డాను. టీడీపీ నేతలు తిడుతున్నారనే ఉద్దేశంతో మాట అన్నాను. బ్యాచ్‌లుగా బ్యాచ్‌లుగా నా ఇంటిపై దాడి చేశారు. ఇంట్లో నా పిల్లలు, నా మనవళ్లు ఉన్నారు. పోలీసులు సాక్షిగానే నా ఇంటి మీద దాడి చేశారు. నాలుగు గంటల పాటు నా ఇంటి మీద కరాళ నృత్యం చేశారు. పోలీసులు రక్షణ కల్పించలేక పారిపోండి అన్నారు. ఇదిలావుంటే అక్రమ కేసులో అరెస్ట్ అయ్యి.. బుధవారం బెయిల్‌పై విడుదలైన అంబటి రాంబాబు తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. తనపై టీడీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, టీడీపీ రౌడీ మూకలు తన ఇంటిని ధ్వంసం చేసిన తీరు, హత్యాయత్నం, పోలీసుల నిర్లిప్త వైఖరి, కొంతమంది పోలీసు అధికారుల అత్యుత్సాహం వంటి అంశాలను వైఎస్ జగన్‌కు వివరించారు. తప్పుడు కేసులపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చట్టపరంగా ఎదుర్కొందామని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. అధికార పార్టీకి ఒత్తాసు పలుకుతూ వ్యవహరిస్తున్న కొంతమంది పోలీసు అధికారుల తీరును జగన్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల పక్షాన, ప్రజల తరుపున చేస్తున్న పోరాటంలో ఎదురయ్యే ఆటంకాలు, వేధింపులు ధీటుగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలుద్దామని, పార్టీ నాయకులు, క్యాడర్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ భేటీలో అంబటితో పాటు ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ పాల్గొన్నారు.

# దేవాదుల మోటర్లు ఎందుకు ఆగిపోయాయి



వరంగల్: అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు నీరు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. రైతులపై పగబట్టారా..? అంటూ ఫైర్ అయ్యారు. కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో హరీశ్‌రావు శుక్రవారం పర్యటించారు. దేవన్నపేట పంప్‌హౌస్ దగ్గర దేవాదుల మోటార్లని పరిశీలించాక మీడియాతో మాట్లాడారు. మోటార్లు ఎందుకు ఆగాయంటూ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదావరిలో నీరు వృథాగా పోతున్నా... దేవన్నపేటలో మూడు మోటార్లు పది రోజులుగా ఎందుకు పని చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో మంత్రులు వచ్చి మోటార్లు ప్రారంభిస్తామని చెప్పి.. చివరకు ప్రారంభించకుండా వెళ్లారని దుయ్యబట్టారు. రైతులపై పగబట్టారా..?, కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పుడు 60వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. దేవాదుల ప్రాజెక్టులో అతి పొడవైన, లోతైన పంప్ హౌస్ దేవన్నపేట అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే దేవాదుల థర్డ్ ఫేస్ పూర్తి చేశామని హరీశ్‌రావు ప్రస్తావించారు. నాడు దేవాదులపై కాంగ్రెస్ చిన్నచూపు చూస్తే... కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పూర్తి చేశారని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో దేవాదుల ఆయకట్టును 3లక్షల 17వేల ఎకరాలకు పెంచామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్.. వరంగల్ జిల్లా రైతాంగం నోరుకొడుతోందని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో దేవాదులపై రూ.7,300 కోట్లు ఖర్చు చేశామని, 80శాతం ప్రాజెక్టు పూర్తి చేశామని చెప్పుకొచ్చారు. 2026 మార్చి కల్లా దేవాదుల పూర్తి చేస్తామని మంత్రులు చెప్పారని... ఇప్పటికీ పైసా పని కూడా చేయలేదని నిలదీశారు. పెద్ద పెద్ద డైలాగులు కొట్టిన మంత్రులు ఎక్కడికి పోయారని హరీశ్‌రావు నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అన్నివిధాలా అండగా నిలిస్తే కాంగ్రెస్ సర్కార్ మాత్రం ఏమీ పట్టనట్టుగా ఉంటోందని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తమ హయాంలో దేవాదుల ప్రాజెక్టు మీద రూ.7,300 కోట్లు ఖర్చు పెట్టి 80 శాతం పనులు పూర్తి చేశామని పేర్కొన్న ఆయన రేవంత్ ప్రభుత్వం కనీసం రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు చేసేందుకు సిద్ధంగా లేదని మండిపడ్డారు.'కేసీఆర్ పాలనలో మేము దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యమిచ్చాం. రూ.7.300 కోట్ల ఖర్చుతో 47 వేలు ఉన్న ఆయకట్టును, 3 లక్షల 17 వేల ఎకరాలకు పెంచాం. మరో 33 వేల ఎకరాలు ఈ ప్రాజెక్టుకు అవసరమవ్వగా.. 30 వేల ఎకరాలు భూసేకరణ కూడా పూర్తి చేశాం. ఇంకొక 3వేల ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది. దాదాపు రూ.1,000 నుండి రూ.2,000 కోట్లు ఖర్చు పెడితే ఇంకో 2,40,000 ఎకరాల ఆయకట్టు సృష్టించవచ్చు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర ఏండ్లలో కనీసం రూ.100 కోట్లు కూడా ఖర్చు చేయలేదని కాంగ్రెస్‌పై హరీష్ రావు విరుచుకుపడ్డారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. నాట్ల సమయంలో ఇవ్వాల్సిన 'రైతు బంధు' నిధులను ఇంకా విడుదల చేయకపోవడంపై ఆయన మండిపడ్డారు. శుక్రవారం ఆయన రైతు బంధు ఎప్పుడిస్తారు? అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. 'మున్సిపల్ ఎన్నికల కోడ్ అయిపోగానే 17వ తేదీన రైతుబంధు ఇస్తా అన్నాడు, 20వ తేదీ వచ్చింది. అయినా ఇంకా రైతుబంధు రాలేదు. రైతుబంధు నాట్లు వేసేటప్పుడు ఇస్తారా?.. కోతలు జరిగేటప్పుడు ఇస్తారా?' అని రేవంత్‌ను హరీశ్ సూటిగా ప్రశ్నించారు. 'ఇప్పటికే రెండు పంటలకు రైతు బంధు వేయలేదు, ఈ సారి అయినా వేస్తారా లేదా? బడా కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్ల కోసం రూ.20వేల కోట్ల బకాయిలు చెల్లించావు కానీ రైతులకు రైతుబంధు వేయడానికి డబ్బులు లేవా?' అని కాంగ్రెస్ సర్కార్ దాటవేత ధోరణిపై హరీష్ రావు ధ్వజమెత్తారు.

# శ్రీవారి లడ్డూ కల్తీని కప్పిపుచ్చే యత్నం

**మండలిలో వైసిపి సభ్యుల సిగ్గుమాలిన చర్య**

**తిరుమలేశుడి ఫోటోలతో డ్రామాలు**

**దుర్మార్గం**

**మండిపడ్డ తెలుగుదేశం ఎంపిలు**

అమరావతి: శ్రీవారి కల్తీ లడ్డూ వ్యవహారంలో శాసనమండలిలో వైసీపీ నేతలు వేంకటేశ్వర స్వామి ఫొటోతో శుక్రవారం ఆందోళనకు దిగారు. ఈ విషయంపై వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డిపై తెలుగుదేశం ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, సానా సతీశ్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిప్పులు చెరిగారు. వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌పై తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి చిత్రపటాలు పట్టుకుని రాజకీయం చేస్తారా అని ధ్వజమెత్తారు. శాసనమండలిలో వైసీపీ తీరు సిగ్గు సిగ్గు అని ఎద్దేవా చేశారు. 'శ్రీవారి పవిత్ర లడ్డూలో కల్తీ జరిగిందని మాజీ టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి ఒప్పుకుంటే.. కల్తీ జరగలేదని వైసీపీ నేతలు కంత్రి వేషాలు వేస్తున్నారని దెప్పిపొడిచారు. క్రీడా స్ఫూర్తి చాటే లోకేశ్‌తో.. ప్యాలెస్‌లో పబ్జీ గేమ్ ఆడుకునే జగన్ రెడ్డికి పోలికా?' అని అప్పలనాయుడు సెటైర్లు గుప్పించారు. శాసనమండలిలో వైసీపీ నేతలు ప్రవర్తించిన తీరును సభ్య సమాజం వ్యతిరేకిస్తోందని
టీడీపీ ఎంపీ సానా సతీశ్ పేర్కొన్నారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి ఫొటోలను చెప్పులు వేసుకుని ప్రదర్శిస్తున్న తీరు వైసీపీ నేతల మూర్ఖత్వానికి నిదర్శనని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతల పిచ్చి పరాకాష్టకు చేరిందని విమర్శించారు. జగన్ ఆనందం కోసమే ఆ పార్టీనేతలు ఇలా చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇలాంటి తప్పులు చేస్తూ వైసీపీ నేతలు కూడా పాపాలూ చేసే పరిస్థితి కొని తెచ్చుకుంటున్నారన్నారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎవరు చెప్పులు వేసుకుని రాలేదని చెప్పడం ఆశ్చర్యంగా ఉందని ఎంపీ సతీశ్ విమర్శించారు. సభ్య సమాజమంతా వైసీపీకి బుద్ధి చెప్పే సమయం వస్తుందని సానా సతీశ్ హెచ్చరించారు. లోకేశ్ క్రికెట్ చూడటానికి వెళ్తే జగన్‌కు వచ్చిన ఇబ్బందేమిటని ప్రశ్నించారు. లోకేశ్‌ను చూసి జగన్ రెడ్డికి జలసీ, కుళ్లు అని ఎద్దేవా చేశారు. జగన్ ఎక్కడికైనా వెళ్లాలంటే కోర్టు పర్మిషన్ తీసుకుని వెళ్లాలని విమర్శించారు. టీవీలో క్రికెట్ చూడాలని జగన్‌కు రాసిపెట్టి ఉందని.. ఆయన నేరస్థుడు కాబట్టి బయటకు వెళ్లి క్రికెట్ చూడలేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. ఇతర దేశాలకు వెళ్లాలంటే జగన్ రెడ్డి న్యాయస్థానం నుంచి అనుమతి పొందాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. టీటీడీ లడ్డూ అంశాన్ని డైవర్ట్ చేయడానికి హెరిటేజ్‌కు ముడిపెట్టారని ధ్వజమెత్తారు. జగన్ అండ్ కోను దేవుడు శిక్షిస్తారని.. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 11 మంది సభ్యులు కూడా మిగలరని సానా సతీశ్ సెటైర్లు వేశారు. శ్రీవారి కల్తీ లడ్డూ వ్యవహారంపై టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పన్న ఎవరి పీఏనో అందరికీ తెలుసని, ఆయనకు సహాయం చేయమని జగన్‌మోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి గతంలో తనకు చెప్పారని అన్నారు. సహాయం చేసినందుకు ఆ నింద తనపై పడిందన్నారు. అప్పన్న ఎవరి పీఏనో దేశమంతా తెలుసునని ఎంపీ పేర్కొన్నారు.

# ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు

**కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు..అభినందించిన శశిథరూర్**

న్యూఢిల్లీ: ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు వచ్చాయి. ప్రధానంగా కాంగ్రెస్‌లో దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ చాలా బాగా జరిగిందంటూ కొనియాడారు. పెద్ద కార్యక్రమాల్లో కొన్ని అవాంతరాలు జరుగుతుంటాయని.. అయినా కూడా కేంద్రం చాలా బాగా నిర్వహించిందని మెచ్చుకున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఏఐ సమ్మిట్‌ను విమర్శించారు. 'అస్తవ్యస్తమైన ప్రజా సంబంధాల ప్రదర్శన' అని అభివర్ణించారు. చైనా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా తీవ్రంగా తప్పుపట్టారు. ఫిబ్రవరి 17న జరిగిన శిఖరాగ్ర సమావేశాల ప్రారంభ రోజున పొడవైన క్యూలు, భారీ జనసమూహం, లాజిస్టికల్ సమస్యలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. భద్రతా సిబ్బంది నుంచి స్పష్టమైన సూచనలు లేకుండానే గేట్లు మూసేశారని సందర్శకులు తెలిపారు. పెద్ద ఎత్తున వార్తలు హల్‌చల్ చేశాయి. అలాగే గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం వివాదానికి దారితీసింది. 'ఓరియన్' అనే రోబోటిక్ కుక్కపై విమర్శలు రావడంతో ఆ విశ్వవిద్యాలయాన్ని ఎక్స్‌పో స్థలాన్ని ఖాళీ చేయమని కోరారు. ఇదిలా ఉంటే ఏఐ సమ్మిట్ నిర్వహణను రాహుల్ గాంధీ తప్పుపడితే.. శశిథరూర్ మాత్రం అభినందించారు. శిఖరాగ్ర సమావేశానికి వెళ్లే అవకాశం నాకు
లభించకపోయినా శుక్రవారం నేను ఇక్కడ మాట్లాడుతున్నాను. నాకు అర్థమైనంత వరకు మొదటి రెండు రోజులు చాలా బాగా గడిచాయి. కొన్ని లోపాలు, కొన్ని సంస్థాగత విషయాలు ఉన్నాయి. ఇవి ఒక పెద్ద కార్యక్రమంలో జరుగుతాయని శశిథరూర్ తెలిపారు. ఇటీవలే శశిథరూర్‌తో కాంగ్రెస్ పెద్దలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలపై చర్చించారు. కేరళ ఎన్నికల వేళ ఇదో శుభపరిణామంగా భావించారు. మళ్లీ ఇంతలో ఏమైందో ఏమో తెలియదు గానీ.. మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని శశిథరూర్ ప్రశంసించారు.

# బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం



న్యూఢిల్లీ: ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరసర్ప నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ పక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారంనాడు సంచలన నిర్ణ యం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకం మైన విమర్శల ఆట కొనసాగు తోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ పక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్ఐఆర్ పక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా ఈ పక్రియ కోసం నియమించాలని, అసాధారణ పరిస్థితుల కారణంగా అసాధారణ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్లు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు వేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం. అయితే కమ్యూనికేషన్ విషయంలో వ్యవహరించే తీరు ఇదేనా? ఫిబ్రవరి 9వ తేదీ ఆదేశాలకు ఫిబ్రవరి 17న స్పందించారు. 8,500 ఆఫీసర్లను పంపామంటారు. మేము మైక్రో అబ్జర్వర్లం కాదు. ఈ వ్యవహారం మాకు తీవ్ర అంసతృప్తిని కలిగిస్తోంది. రాష్ట్రాలు సహకరిస్తాయని మేము భావిస్తాం. మాకు ప్రైవేటు వివరణలు అవసరం లేదని సీజేఐ అన్నారు. ఎస్ఐఆర్‌పై జరుపుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల ఢిల్లీకి తీసుకువెళ్లారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులతో సమావేశానంతరం బహిరంగంగానే ఆమె హెచ్చరికలు చేశారు. ఎన్నికల కమిషన్ ముందు లక్షలాది మంది బాధితులను పెరేడ్ చేయిస్తామన్నారు. మమతా బెనర్జీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఈసీ మండిపడింది. ఎన్నికల అధికారులు ఎంతో సంయమనంతో గౌరవంతో ఆమెతో మాట్లాడినట్టు తెలిపింది. అయితే బెంగాల్ ఓటర్ల జాబితా క్లీనప్ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి మినహాయించారని మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన అస్సాంలో ఎందుకు ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించలేదని నిలదీశారు. ఎన్నికల సంఘం బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరిస్తోందని తప్పుపట్టారు.

# పోలీస్ క్రీడలు

## ప్రారంభించిన మంత్రి అనిత

**పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని వెల్లడి**




అమరావతి: అమరావతిలోని మంగళగిరి 6వ బెటాలియన్ ఏపీఎస్పీ వేదికగా జరిగిన రెండవ ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ టోర్నమెంట్‌ను ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా భద్రత కోసం 24 గంటలు శ్రమించే మన పోలీసు సోదరులకు మానసిక ఉల్లాసం మరియు ఐక్యతను పెంపొందించడానికి ఇటువంటి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సుమారు 6 రాష్ట్రాల నుండి వచ్చిన 10 జట్లకు శుభాకాంక్షలు తెలుపుతూ.. క్రీడల్లో గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్న తరుణంలో, ఇలాంటి జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాలు ఇక్కడ జరగడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఫిబ్రవరి 20 నుండి 24 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది.

# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

**వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి**

వాషింగ్టన్:అమెరికాలో ఏలియన్స్, యూఎఫ్ఓ లకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే పక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రంప్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయంతో గ్రహాంతర వాసుల ఉనికిపై దశాబ్ద కాలంగా సాగుతున్న అమెరికన్ల ఉత్కంఠకు తెరపడనుంది. ప్రజల్లో ఈ రహస్యాల పట్ల ఉన్న ఆసక్తిని తీర్చాలని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తన ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పేర్కొన్నారు. యూఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా.. గ్రహాంతరవాసులు ఉన్నారని ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యానించడంతో ఈ వివాదం రాజుకుంది. దీనిపై ఒబామా నాడు మాట్లాడుతూ.. 'గ్రహాంతర వాసులు ఉన్నది నిజమే కావచ్చు. కానీ నేనెప్పుడూ వారిని చూడలేదు' అని అన్నారు. అమెరికాలోని ఏరియా 51లో వారిని దాచిపెట్టారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఏలియన్స్ భూమిపై సంచరించినట్టు ఎలాంటి ఆధారాలూ లభించలేదని స్పష్టం చేశారు. అయితే.. ఈ సమాచారాన్ని ఒబామా బహిర్గతం చేయడాన్ని తప్పుబట్టారు ట్రంప్. క్లాసి÷డ్ సమాచారాన్ని బయటపెట్టి ఒబామా పెద్ద తప్పుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఒబామా 'ఏరియా 51' వ్యాఖ్యలను ట్రంప్ ఉదహరిస్తూ.. 'ఏలియన్స్‌లో ఎవరున్నారో నిజంగా నాకు తెలియదు. కానీ ప్రభుత్వం వద్దనున్న సమాచారాన్ని మాత్రం బయటపెడతాను' అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. గ్రహాంతర సాంకేతికతకు సంబంధించి తమ వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదని 2024 మార్చిలో పెంటగాన్ ఓ నివేదికలో పేర్కొంది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం.. వాటికి సంబంధించిన సమాచారమేమీ లేదని.. ఆకాశంలో కనిపించిన వింత





వస్తువులు సహజమైనవి కావచ్చని స్పష్టం చేసింది. కానీ దీనిపై ఇప్పుడు ట్రంప్ సెక్రటరీ ఆఫ్ వార్ సహా ఇతర ఏజెన్సీ సంస్థలను రంగంలోకి దింపి ఈ రహస్య పక్రియను ఛ
ఛేదించేందుకు యత్నించడం చర్చనీయాంశమైంది. అయితే.. ఈ రహస్య పత్రాలను ప్రజల ముందుకు తీసుకువస్తారా లేదా అనే విషయమై ఎలాంటి స్పష్టతనివ్వలేదు ట్రంప్. ఈ ÷ళ్లలో అత్యంత సంక్లిష్టమైన, ఆసక్తికరమైన, ముఖ్యమైన విషయాలకు సంబంధించిన సమాచారం ఏది ఉన్నా బహిర్గతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనా ట్రంప్ తాజా నిర్ణయంతో.. అంతరిక్షంలో ఉన్న ఇతర జీవుల ఉనికిపై అమెరికా ప్రభుత్వ అధికారిక వైఖరి ఏంటనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎన్నో ఖగోళ విషయాలు బయటకు వస్తాయని, చాలా మందికి అంతుచిక్కని ప్రశ్నలకు సమాధానం లభించనుందని శాస్త్రవేత్తల్లో ఆసక్తి నెలకొంది.


తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం








## వైకుంఠధామం అభివృద్ధి చేయండి

### బాచుపల్లి సర్వే నెంబర్లు 186, 346లో భూమి తక్షణ సర్వే చేయాలనీ డిమాండ్

### 2020 ఉత్తర్వులు ఉన్నప్పటికీ అభివృద్ధి పనులు ప్రారంభం కాలేదని ఆరోపణ

**అక్షరగళం, నిజాంపేట్:**

వైకుంఠధామం అభివృద్ధి చేస్తామని వాగ్దానం చేసి భూ కేటాయింపు జరిగిన నేటి వరకు అభివృద్ధికి నోచు కోకపోవడం కేవలం అధికారుల వైఫల్యమైనని నిజాంపేట సర్కిల్ బిజెపి మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్ విమర్శించారు. సర్కిల్ పరిధిలో హిందూ వైకుంఠధామం స్థాపన కోసం గతంలో కేటాయించిన 3.20 ఎకరాల భూమిని తక్షణమే హస్తాంతరం చేసి అభివృద్ధి పనులు ప్రారంభించాలంటూ ఆకుల సతీష్ బృందం డిమాండ్ చేసింది. ఈ మేరకు వారు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి ఫిర్యాదు పత్రం సమర్పించారు.

**వైకుంఠధామం భూమి కేటాయింపుపై అసంతృప్తి**

ప్రతినిధులు వెల్లడించిన వివరాల ప్రకారం, 2017లో సర్వే నెంబర్ 186లో 10 ఎకరాలు కేటాయించినట్లు ప్రకటించబడగా, అనంతరం 2020లో సర్వే నెంబర్ 186/4లో 3.20 ఎకరాలు కేటాయిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. అయినప్పటికీ భూమి పూర్తిస్థాయిలో హ్యాండ్ ఓవర్ కాకపోవడంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి పనులు ప్రారంభం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిజాంపేట్ పరిధిలో లక్షలాది హిందూ జనాభా ఉన్నప్పటికీ, వాగ్దానం చేసిన భూమి ఇంకా అందుబాటులోకి రాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కాబట్టి సర్వే నెంబర్లు 186, 346లో తక్షణ సర్వే నిర్వహించి, 3.20 ఎకరాలను అధికారికంగా కేటాయించడంతో పాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.

## “కోర్టు ఆర్డర్” పేరుతో అక్రమ విద్యుత్ కనెక్షన్లు..?







### సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌ను పక్కనపెట్టిన టీజీఎస్పీడీసీఎల్!..?

### నూతనంగా వచ్చిన హైకోర్టు, సుప్రీంకోర్టు ఆర్డర్ లను పరిగణంలోకి తీసుకోకుండానే..

### అంతకు పూర్వం ఇచ్చిన హైకోర్టు ఆర్డర్ అంటూ..

### ఇటువంటి అనుమతులు లేని అక్రమ నిర్మాణాలకు

### పదుల సంఖ్యలో విద్యుత్ మీటర్లు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మంజూరు

### ఇది ఎలాగో అని ప్రశ్నిస్తే లేని సమాధానం

### లీగల్ సెల్ సూచనల ప్రకారం చర్యలు తీసుకుంటాం: విద్యుత్ శాఖ అధికారులు

**అక్షరగళం, శేరిలింగంపల్లి:**

అక్రమ నిర్మాణాలకు చెక్ పెట్టే ఉద్దేశంతో ఏకంగా సుప్రీంకోర్టు ఆక్యుపెన్సి సర్టిఫికెట్ లేకుండా విద్యుత్, మంచినీటి తదితర సదుపాయాలు కల్పించకూడదని దేశవ్యాప్తంగా స్పష్టమైన ఉత్తర్వులను జారీ చేసింది. మరొక కేసులో రాష్ట్ర హైకోర్టు సైతం ఇదే తరహాలో తీర్పునిచ్చింది. అయితే అక్రమ నిర్మాణదారులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు టీజీఎస్పీడీసీఎల్ మునుపటి కోర్టు తీర్పులు ఉన్నాయి అంటూ పేర్కొంటూ ఎడాపెడా విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేసేస్తున్నారు. శేరిలింగంపల్లి మండలం అయ్యప్ప సొసైటీ లో ఈ తరహా విద్యుత్ కనెక్షన్ల మంజూరు నిబంధనలకు విరుద్ధంగా జారీ అవుతున్నాయని తీవ్ర విమర్శలు ఉన్నాయి.

**2023 కి ముందు వచ్చిన తీర్పులు ఆధారంగా..**

ఈ మధ్యకాలంలో అయ్యప్ప సొసైటీ ప్రాంతంలో రెండు భవనాలకు విద్యుత్ శాఖ అధికారులు అదనపు మీటర్లు అదేవిధంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేశారు. 2024 సంవత్సరం ఏప్రిల్ నెలలో తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామని చెప్పుకొచ్చారు విద్యుత్ శాఖ అధికారులు. ఈ విధంగా ఈ తీర్పులను గమనిస్తే 2023 ముందు ఇచ్చిన తీర్పులు ఆధారంగా వెలువడిన ఆదేశాలను పరిణంలోకి తీసుకొని ఇచ్చినట్లుగా తెలుస్తుంది.

**ప్రతి కేసులోనూ పాత అంశం..**

హైకోర్టు తీర్పు ఆధారంగా విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామని చెబుతున్న అధికారులు కేసు కోర్టులో ఉన్నప్పుడు ఏ విధమైన అభ్యంతరాలు తెలియజేయలేదు. ప్రతి కేసులోనూ మునుపటి కేసులో ఈ విధంగానే జరిగిందని పేర్కొన్నట్లుగా తెలుస్తుంది. ఒకసారి ఈ కేసులన్నిటిని పరిశీలిస్తే ఒక కేసుకు మరొక కేసు తీర్పును ఉదాహరణగా కోరుకుంటూ ఆర్డర్స్ పొందినట్లుగా స్పష్టంగా అర్థమవుతుంది. అయితే అక్రమ నిర్మాణాల పట్ల అభ్యంతరం వ్యక్తం చేయాల్సిన విద్యుత్ శాఖ అధికారులు మాత్రం వాదనలు జరుగుతున్న సమయంలో అభ్యంతరాలు మాత్రం తెలియజేయకపోవడం గమనార్హం. అటు జిహెచ్ఎంసి అధికారులు, ఇటు టీజీఎస్పీడీసీఎల్ అధికారులు కోర్టులో పిటీషనర్ వాదానలను వ్యతిరేకించలేదు. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పులను ఒప్పుకుంటున్నట్లుగా తెలపడం జరిగింది. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎందుకు హైకోర్టు దృష్టిలో పెట్టలేదు.

**సుప్రీంకోర్టు ఆర్డర్ పట్టించేది..?**

సివిల్ అప్పీల్ నెంబర్ 14604 ఆఫ్ 2024 (ూతీఅంఱఅఅస్త్ర శీబ్ శీట ూూా (జ) చీశీ.36440 శీట 2014) తీర్పులో అక్రమ కట్టడాలపై సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. భవన నిర్మాణం పూర్తయ్యాక, అధికారుల నుండి “కంప్లీషన్ సర్టిఫికేట్” వచ్చిన తర్వాతే బిల్డర్లు యజమానులకు ఆస్తిని అప్పగించాలనీ, కంప్లీషన్ సర్టిఫికేట్ లేదా ఓసీ ఉంటేనే విద్యుత్, నీటి సరఫరా కనెక్షన్లు ఇవ్వాలి స్పష్టం చేసింది. డిసెంబర్ 17 2024న ఈ తీర్పు దేశవ్యాప్తంగా అమలు చేయాలని సుప్రీంకోర్టు డైరెక్షన్ ఇవ్వటం జరిగింది. అదేవిధంగా రిట్ పిటిషన్ నం. 22672/2025 (ఔూ. చీశీ. 22672 శీట 2025) తీర్పు వెలువడిన తేదీ: 31 జూలై 2025. ఈపిటిషన్లో కరెంటు కనెక్షన్ విషయంలో విద్యుత్ అధికారులు ఓసి లేకుండా కనెక్షన్ ఇవ్వడం లేదని పిటిషనర్ కోర్టును ఆశ్రయిస్తే ఆ సందర్భంలో విద్యుత్ శాఖ 10 మీటర్లు కన్నా ఎక్కువ ఉన్న భవనాలకు ఓసి ఉంటేనే విద్యుత్ కనెక్షన్ ఇస్తామని స్పష్టంగా పేర్కొన్నది. వీరి వాదనకు కోర్టు కూడా ఆమోదం తెలిపి ఓసి ఇచ్చిన తర్వాతనే విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయాలని స్పష్టంగా ఆదేశాలు జారీ చేసింది. మరి తాజాగా వెలువడిన సుప్రీంకోర్టు, హైకోర్టు ఆర్డర్లను పక్కనపెట్టి పూర్వం ఇచ్చిన తీర్పులను ఏ విధంగా పరిగణలోకి తీసుకొని విద్యుత్ కనెక్షన్లను, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏ విధంగా మంజూరు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ సంబంధిత అంశాన్ని లీగల్ సెల్ శాఖకు పంపించామని వారి సూచన మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



ఎమ్మెల్యే కేపీ వివేకానంద తో తులసి రెడ్డి

## ఎవరెస్ట్ లక్ష్యంగా అడుగులు

### యువ పర్వతారోహకుడికి ఎమ్మెల్యే వివేకానంద శుభాకాంక్షలు

అక్షరగళం, కుత్బుల్లాపూర్: త్వరలో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించనున్న యువ పర్వతా రోహకుడికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకా నంద శుభాకాంక్షలు తెలిపారు. బరంపేట కో చెందిన పల్పనూరి తులసి రెడ్డి ఏప్రిల్ నెలలో ఎవరెస్టు శిఖరారోహణకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన శుక్రవారం పెట్బషీరాబాద్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే తులసీ రెడ్డిని అబి ,నందిస్తూ, ఇప్పటివరకు సాధించిన విజయాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించి కుత్బుల్లాపూర్కు గౌరవం తీసుకు రావాలని ఆకాంక్షించారు. క్రీడా రంగంలో ముందుకు సాగుతున్న యువతకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు మరియు స్థానిక నాయకులు





## ఘనంగా త్రివేణి వార్షికోత్సవ వేడుకలు

### విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా నిలిచిన ‘ఫన్ ఫెస్ట్’

### ముఖ్య అతిథిగా హాజరైన మైండ్ మేనేజ్‌మెంట్ నిపుణుడు వంగీపురపు రవికుమార్

### మూడు దశాబ్దాలుగా విద్యా సేవలో ముందున్నామని CSO సుబ్బారావు వెల్లడి

### సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న చిన్నారులు

**అక్షరగళం, జీడిమెట్ల:**

చిన్ననాటి నుంచే మానసిక దృఢత్వం, క్రమశిక్షణ అలవర్చుకుంటేనే జీవితంలో విజయం సాధించగలరని ప్రముఖ హెచ్ఆర్ మరియు మైండ్ మేనేజ్‌మెంట్ నిపుణుడు వంగీ పురపు రవికుమార్ పేర్కొన్నారు. చింతల్‌లోని పీవీఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన త్రివేణి విద్యాసంస్థల నర్సరీ నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థుల వార్షికోత్సవం ‘ఫన్ ఫెస్ట్’ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తూ వారి భావోద్వేగ వికాసానికి తోడ్పడాలని సూచించారు. ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన ఈ వేడుకలు రంగురంగుల అలంకరణలు, విద్యార్థుల సందడి మధ్య కార్యక్రమం సందడిగా సాగింది. సంస్థల సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు మాట్లాడుతూ, గత 32 ఏళ్లుగా విద్యార్థులను సమగ్ర వ్యక్తిత్వంతో తీర్చిదిద్దే దిశగా సంస్థ కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, బాధ్యతా భావం పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, దేశభక్తి ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమంలో సి.ఆర్.ఓ వెంకట్రావు, ప్రిన్సిపల్ శివకీర్తన, వైస్ ప్రిన్సిపల్ నళిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చింతల్ త్రివేణి వార్షికోత్సవ ఫన్ఫెస్ట్ వేడుకలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, బహుమతులు అందజేస్తున్న ముఖ్య అతిథులు

## ప్రణీత్ కన్స్ట్రక్షన్స్ కబ్జాలో ఉన్న సీలింగ్ భూములను కాపాడండి






మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్న ఆకుల సతీష్ బృందం

### ఆ సంస్థపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### దుండిగల్‌లో 48.8 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిపై అక్రమ నిర్మాణాల ఫిర్యాదు

### ప్రభుత్వ భూముల పరిరక్షణపై ఆకుల సతీష్ బృందం ఆందోళన

**అక్షరగళం, దుండిగల్:**

సీలింగ్ భూమిలో అక్రమంగా పనులు చేస్తున్న ప్రణీత్ కన్స్ట్రక్షన్స్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నిజాంపేట సర్కిల్ బిజెపి మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. దుండిగల్ గ్రామంలో సర్వే నెంబర్ 322/2,223/2, 324/2, 359/2, 360/2, 361/2, 362/2 లో 48 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమి ప్రణీత్ కన్స్ట్రక్షన్ కలుపుకొని ఫెన్సింగ్ వేయడమే కాకుండా, నేలను చదును చేసి నిర్మాణ పనులు చేయడంపై తక్షణమే చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని కాపాడాలని మేడ్చల్ జిల్లా ఆడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి శు క్రవారం ఫిర్యాదు చేశారు.

**ఫిర్యాదు చేసిన పట్టించేది..?**

ఈ విషయంపై ఇప్పటికే జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన కనీస పట్టింపులేదని ఆకుల సతీష్ విమర్శించారు. ల్యాండ్ రిఫార్మ్స్ చట్టం ప్రకారం ప్రభుత్వానికి వచ్చిన 48.8 ఎకరాల భూమిని ప్రణీత్ కన్స్ట్రక్షన్ నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించి చదును చేయడంతో పాటు కిర్బీ షీట్లతో ఫెన్సింగ్ వేసి అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేపడుతుందని, అక్రమంగా వెంచర్ పేరిట ప్రజలకు అమ్మకాలు జరుపుతున్నట్లు గా తెలుస్తుందని పేర్కొన్నారు. కాబట్టి అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి, ప్రణీత్ కన్స్ట్రక్షన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి, 48.8 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ వేసి రక్షించడంతో పాటు ప్రజా అవసరాలకు వినియోగించాలని ఈ సందర్భంగా ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు

## టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్ రెడీ

**ముంబై:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్(పీవీ) కొత్త టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్‌ను విడుదల చేసింది. ప్రారంభ ధర ఎక్స్ షోరూమ్ రూ.9.7 లక్షలుగా ఉంది. బ్యాటరీ యాజ్ ఏ సర?వసెస్(బీఏఏఎస్) ఫైనాన్స్ ఆప్షన్‌తో రూ.6.5 లక్షలు (ఎక్స్--షోరూమ్)కే కొనుగోలు చేయొచ్చు. ఆ తర్వాత కస్టమర్లు ప్రతి కిలోమీటరుకు అద్దె చెల్లించాల్సి ఉంటుంది. బ్యాటరీ ఈఐఎంలు కిలోమీటరుకు రూ.2.6 నుంచి ప్రారంభమవుతాయి. పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్ 40 కేడబ్ల్యూహెచ్, 30 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌లలో లభిస్తుంది. ఇందులో 40 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌ను సింగిల్ ఎలక్ట్రిక్ మోటార్‌తో జత చేశారు. ఈ పవర్‌ట్రెయిన్ సింగిల్ చార్జ్‌పై ఏఆర్ఏఐ--సర్టిఫైడ్ 468 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. వాస్తవ డ్రైవింగ్ పరిస్థితుల్లో 355 కిలోమీటర్ల కి.మీ వరకు ప్రయాణించవచ్చు. ఇక 30 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఆప్షన్

# అమీర్‌పేట్ "ఆదిత్య ఎంక్లేవ్"లో తప్పిన మహా విషాదం



డి ఆర్ ఎఫ్ బృందాన్ని సన్మానించిన హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్



సంఘటనా స్థలంలో పర్యటించి వివరాలు తెలుసుకుంటున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

## మెరుపు వేగంతో స్పందించి 50 ప్రాణాలను నిలబెట్టిన 'హైడ్రా'

## 'హైడ్రా' డీఆర్ఎఫ్ బృందాలను అభినందించిన కమిషనర్ ఏవి రంగనాథ్

**అక్షరగళం, అమీర్ పేట్:**

హైదరాబాద్‌లో అత్యంత రద్దీ ప్రాంతమైన అమీర్‌పేటలో పెను ప్రమాదం తృటిలో తప్పింది. ఆదిత్య ఎన్‌క్లేవ్‌లో శుక్రవారం ఉదయం చెలరేగిన మంటలను 'హైడ్రా' డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తతతో వ్యవహరించి క్షణాల్లోనే అదుపులోకి తెచ్చాయి. సరైన సమయానికి సహాయక చర్యలు అందడంతో భవనంలో చిక్కుకున్న సుమారు 50 మంది సురక్షితంగా బయటపడ్డారు.

**మూడు నిమిషాల్లోనే రంగంలోకి..**

ఆదిత్య ఎన్‌క్లేవ్‌లోని నీలగిరి బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న విద్యుత్ ప్యానల్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. ఉదయం 11:01 గంటలకు ఈ సమాచారం హైడ్రా కంట్రోల్ రూమ్‌కు చేరగా, కేవలం మూడు నిమిషాల వ్యవధిలో (11:04 కు) సమీపంలో ఉన్న డీఆర్ఎఫ్ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. వెంటనే ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల సాయంతో మంటలను ఆర్పివేశారు. విద్యుత్ తీగలు కాలిపోయి మెట్ల మార్గమంతా దట్టమైన పొగలు కమ్ముకోవడంతో, రెండో అంతస్తులో చిక్కుకుపోయిన వారిని రోప్ నిచ్చెనల (Rope ladders) ద్వారా అత్యంత చాకచక్యంగా కిందకు దించారు. ఈ ఆపరేషన్‌లో అగ్నిమాపక, పోలీసు విభాగాలు కూడా సమన్వయంతో పనిచేశాయి.

**కోచింగ్ సెంటర్ల అడ్డాలో తృటిలో తప్పిన ముప్పు**

నిత్యం వేలాది మంది విద్యార్థులు, నిరుద్యోగులతో కళకళలాడే మైత్రీవనం, ఆదిత్య ఎన్‌క్లేవ్ పరిసరాల్లో పదుల సంఖ్యలో శిక్షణా కేంద్రాలున్నాయి. ఇలాంటి రద్దీ ప్రాంతంలో మంటలు వ్యాపించి ఉంటే ఊహించని స్థాయిలో ప్రాణనష్టం జరిగి ఉండేది. అధికారుల సకాల స్పందనతో నగర ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: హైడ్రా కమిషనర్ రంగనాథ్**

ప్రమాద స్థలాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య, ఏడీఎఫ్ఓ మోహనరావు తదితరులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మంటలు చెలరేగడానికి గల కారణాలను విశ్లేషించారు. ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ..అగ్నిమాపక, జీహెచ్ఎంసీ, విద్యుత్, పోలీసు శాఖల సమన్వయంతో నెల క్రితమే తనిఖీలు నిర్వహించి ఫైర్ సేఫ్టీ లేని దుకాణాలను సీజ్ చేశామని గుర్తుచేశారు. భద్రతా ప్రమాణాలు పాటించడానికి ఇచ్చిన నెల రోజుల గడువు ముగిసిన తర్వాత తిరిగి తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వరుస అగ్నిప్రమాదాల నేపథ్యంలో ఫైర్ సేఫ్టీ చట్టాల్లో అవసరమైన మార్పులు, చేర్పులు తీసుకురావాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు వెల్లడించారు. భవన యజమానులు, ప్రజలు సైతం అప్రమత్తంగా ఉంటూ అత్యవసర మార్గాలను ఆటంకాలు లేకుండా చూసుకోవాలని సూచించారు.

**ప్రాణదాతలకు సత్కారం**

సమాచారం అందిన వెంటనే మెరుపు వేగంతో స్పందించి, ప్రాణనష్టం జరగకుండా అడ్డుకున్న హైడ్రా డీఆర్ఎఫ్ టీమ్ 17, 19, 40 బృందాలకు చెందిన 15 మంది సభ్యులను కమిషనర్ రంగనాథ్ ప్రత్యేకంగా అభినందించారు. వీరికి ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మోహనరావు, దుర్గాప్రసాద్, సిబ్బంది రామకృష్ణ, హతిరామ్, ఉమేష్, యాకూబ్, గోపి, గోపాల్, సాయికుమార్, నాగరాజు, రామిరెడ్డి, రాజు, విజయ్, ఈశ్వర్, సంజు, రజాక్‌లతో పాటు ఇతర అధికారులు జయప్రకాష్, యజ్ఞనారాయణ, గౌతమ్ పాల్గొన్నారు.



## కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ కు శుభాకాంక్షలు

**కల్వకుర్తి ఫిబ్రవరి 20 (అక్షర గళం ):**



కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ను శుక్రవారం వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కొమ్ముగోని శ్రీనివాస్ గౌడ్, జంగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలని అందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డు ప్రసాదాలను అందించారు.



## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక

**కల్వకుర్తి ఫిబ్రవరి 20 (అక్షర గళం ):**

కల్వకుర్తి పట్టణానికి చెందిన ఉద్యమకారుడు తలసాని ప్రసాద్ రెడ్డి శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మార్కెట్ కా డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి పర్షపాకుల శేఖర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

**వెల్దండ ఫిబ్రవరి 20 (అక్షర గళం ):**

వెల్దండ మండల పరిధిలోని మర్రిగుంత తండా గ్రామానికి చెందిన జరుపుల శంకర్ నాయక్ గురువారం సాయంత్రం హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మరి గుంత తండా గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్లావత్ విజయ్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సక్రు జైపాల్ నాయక్ చందర్ గోపి తావు, వెంకట్రామ్, దేవేందర్, శ్రీకాంత్, బోడియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ దేవాలయంపై వివాదం వద్దు



ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ప్రగతినగర్ బిజెపి నేతలు

### ప్రగతినగర్ వాసవి లేఔట్‌లో ఆంజనేయస్వామి ఆలయం అంశంలో వివాదం

### గుడికి తాళం వేస్తాం అనడం అవివేకం

### కుల, ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టే ప్రయత్నాలపై తీవ్ర విమర్శలు

### దేవాలయాల పరిరక్షణలో ఐక్యంగా నిలవాలని పిలుపు

### ప్రగతి నగర్ బిజెపి అధ్యక్షుడు నరేంద్ర చౌదరి

**అక్షరగళం, నిజాంపేట్:**

కులాలు, ప్రాంతీయ విభేదాలతో గుడికి తాళం వేస్తామనడం ఏ మాత్రం సహించే అంశం కాదని నిజాంపేట సర్కిల్ ప్రగతినగర్ బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి స్పష్టం చేశారు. డివిజన్‌లోని వాసవి లేఔట్ పార్కులో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద చోటుచేసుకున్న వివాదం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఆలయానికి తాళాలు వేయాలంటూ కొందరు వ్యక్తులు హెచ్చరించారని స్థానికులు తెలిపిన నేపథ్యంలో ప్రగతినగర్ బిజెపి అధ్యక్షుడు నరేంద్ర చౌదరి నేతృత్వంలో పలువురు పార్టీ నాయకులు ఆలయాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేవాలయాలను వివాదాలకు కేంద్రబిందువుగా మార్చడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. కులాలు, ప్రాంతాల పేరుతో ప్రజల్లో విభేదాలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత కూడా ప్రగతినగర్, నిజాంపేట్ ప్రాంతాల ప్రజలు సోదరభావంతో జీవిస్తున్నారని పేర్కొంటూ, అలాంటి ప్రాంతాల్లో ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం సమాజానికి హానికరమని అన్నారు. రాజకీయ లాభాల కోసం దేవాలయాలను వేదికగా చేసుకోవడం శోచనీయమని విమర్శించారు. దేవాలయాల పరిరక్షణలో రాజకీయాలకు అతీతంగా హిందువులందరూ ఐక్యంగా ఉండాలని, ఈ విషయంలో పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్, బాచుపల్లి బిజెపి అధ్యక్షుడు నడింపల్లి ప్రసాద్ రాజు, జిల్లా నాయకులు డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, సచిన్, ఉపాధ్యక్షుడు యజల్లి విజయ్, సీనియర్ నాయకుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



## గుండాల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో తహసిల్దార్ కార్తీక్ కుమార్ ప్రత్యేక పూజలు

**వెల్దండ ఫిబ్రవరి 20 (అక్షర గళం)**


వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలోని శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో తహసిల్దార్ కార్తీక్ కుమార్ జ్యోతి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు శ్రీ అంబరామ్మలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకత పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం దంపతులను ఆలయ అర్చకులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు తీర్థ ప్రసాదాలను అందజేశారు కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు కొమ్ము అంజయ్య ఆలయం అర్చకులు సంతోష్ శర్మ నరహరి శర్మ శివశర్మ సురేష్ శర్మ కృష్ణయ్య శర్మ కిషన్ తదితరులు పాల్గొన్నారు





## మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**కల్వకుర్తి ఫిబ్రవరి 20 (అక్షర గళం ):**

కల్వకుర్తి నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ను శుక్రవారం ఆమె చాంబర్లో కాంగ్రెస్ నాయకులు కోట్ల రామకృష్ణ గాదెల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్ ను ఈ సందర్భంగా సన్మానించారు.






## నూతన వధూ వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేత నర్సారెడ్డి భూపాతి రెడ్డి

**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బౌరంపేట్ నివాసితులు సరుగారి శ్రీనివాస్ రెడ్డి కుమార్తె స్పందన-హరినాథ్ రెడ్డి నిశ్చితార్థ కార్యక్రమం , బౌరంపేట్ నివాసితులు ఆర్కెల మల్లేష్ గౌడ్ కుమారుడు శ్రీనివాస్ గౌడ్ తో కొంపల్లి నివాసితులు బైరి భాస్కర్ గౌడ్ కుమార్తె వైష్ణవి నిశ్చితార్థ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపాతి రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీరియల్ నాయకులు యాది రెడ్డి, రాము గౌడ్, విజయ్ గౌడ్, సురేష్ పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ 'చట్నీస్' హోటల్‌లో భారీ ప్రమాదం

## పేలిన ఇడ్లీ స్టీమర్, నలుగురికి తీవ్ర గాయాలు




అక్షరగళం, ఎల్బీనగర్: ఇడ్లీ తయారీ స్టీమర్ పేలడంతో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చట్నీస్ హోటల్‌లో శుక్రవారం మధ్యాహ్నం భారీ ప్రమాదం చోటుచేసుకుంది. హోటల్ వంటగదిలో (కిచెన్) ఇడ్లీలు తయారు చేసే స్టీమర్ భారీ శబ్దంతో పేలిపోవడంతో నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు.

**ఘటన ఎలా జరిగిందంటే..**

రంగారెడ్డి జిల్లా కోర్టుకు సమీపంలో ఉన్న ఈ ప్రముఖ రెస్టారెంట్‌లో మధ్యాహ్నం 12 గంటల సమయంలో రద్దీగా ఉన్న వేళ ఈ ఘటన జరిగింది. వంటగదిలో కార్మికులు తమ పనుల్లో నిమగ్నమై ఉండగా.. ఒక్కసారిగా స్టీమర్ పేలిపోవడంతో కిచెన్‌లో మంటలు, దట్టమైన పొగలు అలుముకున్నాయి. పేలుడు ధాటికి అందులో పనిచేస్తున్న ముగ్గురు కార్మికులకు తీవ్ర కాలిన గాయాలు కాగా, మరో కార్మికుడికి ఎగిరిపడిన ఐరన్ ప్లేట్ బలంగా తగలడంతో తలకు తీవ్ర గాయమైంది. భారీ శబ్దం రావడంతో భయాందోళనలకు గురైన కస్టమర్లు, సిబ్బంది ప్రాణభయంతో హోటల్ బయటకు పరుగులు తీశారు.

**క్షతగాత్రుల పరిస్థితి..**

సహచర సిబ్బంది గాయపడిన నలుగురు కార్మికులను వెంటనే ఎన్టీఆర్ నగర్‌లోని ఆద్య ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. బాధితులంతా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికులు జోగేశ్వర్ (20), దయ (23) , సుమిత్ (21), సునీల్ (21) గా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం వారందరూ ప్రమాదం నుంచి బయటపడ్డారని, ప్రాణాపాయం తప్పిందని, అందరి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు స్పష్టం చేశారు.

**పోలీసుల దర్యాప్తు..**

స్టీమర్‌లో పరిమితికి మించి అధిక ఉష్ణోగ్రత, ప్రెజర్ పెరిగిపోవడం వల్లే ఈ పేలుడు సంభవించినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. సమాచారం అందుకున్న ఎల్బీనగర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితులను సమీక్షించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని, కచ్చితమైన కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. భద్రతా ప్రమాణాల పాటించడంలో హోటల్ యాజమాన్యం నిర్లక్ష్యం ఏమైనా ఉందా అనే కోణంలో కూడా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# నిజాంపేట్ హిందూ వైకుంఠదామానికి 3.20 ఎకరాలు కేటాయించాలి

## ఆకుల సతీష్ టీం

**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :**

నిజాంపేట్ హిందూ వైకుంఠదామానికి 3.20 ఎకరాలు కేటాయించాలని ఆకుల సతీష్ టీం అన్నారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో హిందూ వైకుంఠధామంనికి గతంలో అధికారులు ఇచ్చిన జీవో ప్రకారం 3.20 ఎకరాలు సర్వే నెంబర్ 186 , 346 నుండి సర్వే చేసి కేటాయించడమే కాకుండా, ఫెన్సింగ్ వేసి రక్షించడమే కాకుండా మౌలిక వసతులు కల్పన కోసం నిధులు మంజూరు చేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. దుండిగల్ గ్రామంలో సర్వే నంబర్ 322/2, 223/2, 324/2, 359/2, 360/2, 361/2, 362/2 లో 48 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమి ప్రణీత్ కన్స్ట్రక్షన్ కలుపుకొని ఫెన్సింగ్ వేయడమే కాకుండా, నేలను చదును చేసి నిర్మాణ పనులు చేయడంపై తక్షణమే చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని కాపాడాలని మేడ్చల్ జిల్లా ఆడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో హిందూ వైకుంఠధామం స్థాపన కోసం 2017లో సర్వే నెంబర్ 186లో 10 ఎకరాలు కేటాయించినట్లు ప్రకటించారు. అనంతరం 2020లో సర్వే నెంబర్ 186/4లో 3.20 ఎకరాలు కేటాయిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేయబడినప్పటికీ, ఇప్పటి వరకు భూమి పూర్తిగా హస్తాంతరం చేసి అభివృద్ధి పనులు ప్రారంభించలేదన్నారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో మూడు లక్షలకు పైగా హిందూ జనాభా ఉన్నప్పటికీ, వైకుంఠధామం కోసం వాగ్దానం చేసిన 3 ఎకరాలు 20 గుంటల ప్రభుత్వ భూమి ఇప్పటికీ కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ఇదే సమయంలో ఇతర వర్గాలకు భూములు కేటాయించి, సర్వే చేసి, ఫెన్సింగ్ వేసి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 186 , 346లో తక్షణమే సర్వే నిర్వహించి, మొత్తం 3.20 ఎకరాల భూమిని హిందూ వైకుంఠధామం కోసం అధికారికంగా కేటాయించాలన్నారు. భూమికి రక్షణగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం తగిన నిధులు మంజూరు చేసి పనులు వెంటనే ప్రారంభించాలి డిమాండ్ చేశారు. 48 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. మేడ్చల్ జిల్లా దుండిగల్ గ్రామ పరిధిలో సర్వే నెంబర్లు 322/2, 323/2, 324/2, 359/2, 360/2, 361/2, 362/2లో ల్యాండ్ రిఫార్మ్స్ చట్టం ప్రకారం ప్రభుత్వానికి వచ్చిన 48.8 ఎకరాల భూమిని ప్రణీత్ కన్స్ట్రక్షన్ నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించి చదును చేయడంతో పాటు కిర్బీ షీట్లతో ఫెన్సింగ్ వేసి అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేపడుతోందన్నారు. ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదన్నారు. అక్రమంగా వెంచర్ పేరిట ప్రజలకు అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం. అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి, ప్రణీత్ కన్స్ట్రక్షన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి, 48.8 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ వేసి రక్షించడంతో పాటు ప్రజా అవసరాలకు వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు



**కల్వకుర్తి ఫిబ్రవరి 20(అక్షర గలం):**

కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ గా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షాన్ వాజ్ ఖాన్ లు శుక్రవారం బాధ్యతలు మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, చైర్మన్ , వైస్ చైర్మన్ లకు శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు



## బాధ్యతలు చేపట్టిన పత్యనాయక్

**ఆమనగల్లు, ఫిబ్రవరి 20 (అక్షర గళం):**

ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ గా నేనావత్ పత్య నాయక్ పదవీ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం పురపాలిక సంఘం కార్యాలయంలో కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మధ్యాహ్నం 12.30 గంటలకు బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, మేనేజర్ ఆంజనేయులు మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్ వైస్ చైర్ పర్సన్ తల్లోజు గీత ఆచారి, కౌన్సిలర్లను పూల బొకే అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎర్రవోలు మహేష్, మొక్తల వెంకటయ్య, సునీత ప్రశాంత్, అనిత శ్రీనివాస్ రెడ్డి, నిరంజన్, ధోలి తదితరులు ఉన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మున్సిపల్ వైస్ చైర్మన్

### శానవాజ్ ఖాన్

**కల్వకుర్తి ఫిబ్రవరి 20 (అక్షర గళం ):**

కల్వకుర్తి పట్టణంలోని 17వ వార్డుకు చెందిన జానకమ్మ మృతి చెందింది సమాచారం తెలుసుకున్న కల్వకుర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్ శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఆర్థిక 4000 రూపాయలు బాధిత కుటుంబానికి అందజేశారు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు.



## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

**ఆమనగల్లు, ఫిబ్రవరి 20 (అక్షర గళం):**

ఆమనగల్లు మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నూతనంగా కొలువుదీరిన పాలకవర్గం కృషి చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన నూతన పాలకవర్గ బాధ్యత స్వీకారోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.. కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డుల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. చైర్మన్ గా ఎన్నికైన పత్యనాయక్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికైన తల్లోజు గీత ఆధ్వర్యంలో ఆమనగల్లు సమగ్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. గెలిచిన వారిలో యువకులు. విద్యావంతులు ఉన్నారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. సమావేశంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, నూతన కౌన్సిలర్లు ఎర్రవోలు మహేష్, మొక్తల వెంకటయ్య, సునీత ప్రశాంత్, అనిత శ్రీనివాస్ రెడ్డి, నిరంజన్, ధోలి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్ కెకె, మున్సిపల్ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మాజీ కౌన్సిలర్లు విజయ్ కృష్ణ, చెన్నకేశవులు, లక్ష్మణ్, కృష్ణ యాదవ్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, బీజేపీ సోషల్ మీడియా రవి రాథోడ్, పద్మ ప్రశాంత్, సురేష్ నాయక్, షాబుద్దీన్, సురేష్ నాయక్, దేవరశెట్టి మహేష్, నాజర్ రాగ్య నాయక్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## ప్రజాసేవలో ఆదర్శంగా నిలవండి



### బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదిలాల్

**ఆమనగల్లు, ఫిబ్రవరి 20 (అక్షర గళం):**

ఆమనగల్లు మున్సిపాలిటీ జంగారెడ్డి పల్లి 4వ వార్డులో కౌన్సిలర్ గా గెలుపొందిన న్యాయవాది దుడ్డు ఆంజనేయులు యాదవ్ ను శుక్రవారం పట్టణ కేంద్రంలోని సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ.. 4వ వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు చిందం కృష్ణయ్య, జమీల్ హైమద్, మల్లేష్ గౌడ్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్ గౌడ్, గ్రంథాల సెక్రెటరీ మల్లేష్, కోశాధికారి కోప్పు కృష్ణ, క్రీడా కార్యదర్శి శేఖర్, న్యాయవాదులు మధు గౌడ్, గణేష్ గౌడ్, శిరీష్, సంతోష్, దేవేందర్, సర్దార్ నాయక్ మల్లేష్, జగన్ గౌడ్, రాజు, శివ, శ్రీనివాస్, శ్రీశైలం, మహేష్, శిరీష తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తి మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తా.

### మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్.

**కల్వకుర్తి ఫిబ్రవరి 20 ( అక్షర గళం)**



కల్వకుర్తి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్ది అభివృద్ధి పరుస్తానని మున్సిపాలిటీలో మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తామని కల్వకుర్తి మున్సిపల్ చైర్పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మున్సిపాలిటీ లో తన చాంబర్ లో ఏర్పాటుచేసిన మీడియాతో మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎంపీ మల్లు రవి సహాయ సహకారాలతో అభివృద్ధి పరుస్తామని తెలిపారు. మున్సిపాలిటీలో ముఖ్యంగా డ్రైనేజ్ సమస్య అధికంగా ఉంది అని దీనివల్ల దోమలతో ప్రజలకు అనేక సమస్యలతో గురి అవుతున్నారని ఎన్నికల ప్రచార భాగంగా డ్రైనేజ్ స్వయంగా పరిశీలించానని డ్రైనేజ్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యను రూపుమాపుతామని అన్నారు. వేసవినైపద్యంలో తాగునీటి సమస్య లేకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దృష్టి సాధిస్తానని తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసి దశలవారీగా అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామని ముఖ్యంగా సీసీ రోడ్లు అండర్ డ్రైనేజ్ విద్యుత్ పై పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలోని ఆయా కాలనీలో పరిశీలించి సౌకర్యాలు కల్పిస్తామని మున్సిపాలిటీ 22 వార్డులో కౌన్సిలర్ల సమన్వయంతో ముందుకు సాగుతామని పట్టణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శాన్వాజ్ ఖాన్ పాల్గొన్నారు.

## యువత వ్యాపార రంగాలలో రాణించాలి సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్

**వెల్దండ ఫిబ్రవరి 20 (అక్షర గళం)**





యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలను ఆదరోహించాలని సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు వెల్దండ మండల కేంద్రంలోని ఉర్కొండ మండలం ఇప్పపహాడ్ మానికి చెందిన పగుడాల పరశురాములు నూతనంగా ఏర్పాటు చేసిన బేకరీ అండ్ స్వీట్ హౌస్ ను సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ రిబ్బెన్ ను కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. స్వయం ఉపాధితో పాటు మరికొందరికి ఉపాధి కల్పించాలన్నారు. యువత తమకు నచ్చిన రంగాలలో శిక్షణ తీసుకున్నట్లయితే బ్యాంకు రుణాలను మంజూరు చేస్తుందని, తద్వారా చిన్న మధ్య తరహా భారీ వ్యాపారులను చేసుకొనే అవకాశం ఉంటుందని తెలిపారు. యువత నేటి కాలాన్ని గుణంగా అన్ని రకాల నైపుణ్యాలను కలిగి ఉండాలని, యువత తమలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి తమకు నచ్చిన రంగాలలో రాణించాలని అన్నారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను వార్డు నెంబర్ సభ్యులు గుద్దేటి కిష్టాల్ ముదిగొండ రమేష్ మసిగుండ్ల వెంకటేష్ బాధేపల్లి రమేష్ కొయ్యల పుల్లయ్య మట్ట నాగేశ్వర్ గౌడ్ మట్ట మధుసూదన్ మంగళగిరి శ్రీను పిట్ల సుధాకర్ బడక రామకృష్ణ యాదగిరి కుమార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు





## వెంకటేశ్వర స్వామి పునః ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం

**కల్వకుర్తి ఫిబ్రవరి 20 (అక్షర గళం):**

నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలం ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనాలని శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ర్ నాయుడుకి వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కొమ్ముగోని శ్రీనివాస్ గౌడ్, ఎల్లమ్మ రంగాపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ గౌరవ అధ్యక్షులు సంజీవరెడ్డి, దేవాలయ చైర్మన్ రాజిరెడ్డి లు ఆహ్వాన పత్రికను అందించారు. హైదరాబాదు నగరంలోని బి.ఆర్ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికలను అందించారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు, నాట్కో ఫార్మా చైర్మన్ సదాశివరావుకు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ రంగాపూర్ శ్రీ వెంకటేశ్వర దేవాలయానికి సుమారు తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డును 500 ఈ సందర్భంగా చైర్మన్ అందించారు. స్వామివారికి ప్రవచనాలకు సంబంధించి రూపొందించిన 2000 విష్ణు శాస్త్ర నామాల బుక్స పుస్తకాలను దేవాదాయ కమిటీకి అందించారు.



## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..

**ఆమనగల్లు, ఫిబ్రవరి 20 (అక్షర గళం):**

విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ పాండు అన్నారు. శుక్రవారం ఆమనగల్లు మున్సిపల్ పరిధిలోని విటాయిపల్లి ప్రాథమిక పాఠశాలలు నిర్వహించిన బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలను పోషించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. డీఈఓ గా షోయబ్, ఎంఈవో గా సంతోష, హెడ్మాస్టర్ గా సునయన, మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ పాండు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు షహవర్, విజయ, రమాకిరణ్, కళావతి మల్లేశ్వర్, యాదగిరి, జున్ను తదితరులు ఉన్నారు.



## నూతన బేకరీ స్వీట్ హౌస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ యువ నాయకులు హార్దిక్ హరి

**కల్వకుర్తి ఫిబ్రవరి 20 (అక్షర గళం ):**

వెల్దండ మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన న్యూ డైమండ్ బేకరీ స్వీట్ హౌస్ ప్రారంభోత్సవం శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఊరుకొండ మండల కేంద్రానికి కాంగ్రెస్ యువ నాయకులు హార్దిక హరి ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు.

# మండలిలో వైసిపి మహాపచారం

## చెప్పులు, షూస్ వేసుకుని దేవుడి ఫొటోల ప్రదర్శన

## మండలి ఛైర్మన్ ఛాంబర్ ముందు కూటమి నేతల నిరసన

**అమరావతి:** ఏపీ శాసనమండలిలో వైకాపా సభ్యులు చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోలను ప్రదర్శించడాన్ని కూటమి సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఛైర్మన్ ఛాంబర్ వద్ద మంత్రి లోకేశ్ నేతృత్వంలో ఎన్డీఏ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. వైకాపా చేసిన మహాపచారంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవిత, గొట్టిపాటి రవి, రామానాయుడు, కొల్లు రవీంద్ర, కూటమి ఎమ్మెల్సీలు నిరసనలో పాల్గొన్నారు. హిందు మతాన్ని అవమానించారని ఛైర్మన్‌కు మంత్రులు తెలిపారు. ఇలాంటి చర్యను ఛైర్మన్ ఎలా అంగీకరిస్తారని నిలదీశారు. వైకాపా చేసింది తప్పేనని మండలి ఛైర్మన్ మోషేన్ రాజు స్పష్టం చేశారు. వైకాపా సభ్యులను పిలిచి మాట్లాడతానని ఛైర్మన్ తెలిపారు. బహిరంగ క్షమాపణలు చెప్పించి లెంపలేసుకునేలా చేయాలని కూటమి సభ్యులు డిమాండ్ చేశారు. చట్టసభ సాక్షిగా వైకాపా సభ్యులు హిందువుల మనోభావాలు దెబ్బతీశారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. హిందూ మతాన్ని రెచ్చగొట్టేలా వైకాపా ప్రవర్తించిందని మండిపడ్డారు. హద్దులు దాటి ప్రవర్తించి దేవదేవుడు పట్ల మహాపచారానికి పాల్పడ్డారని విమర్శిఁచారు. ప్రతిపక్ష ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరు ఎంతో కలచివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగటం తగదన్నారు. సంయమనం పాటించే కొద్దీ రెచ్చగొడుతున్నారని.. హిందువుల పట్ల వైకాపా విధానం ఇదేనా అని నిలదీశారు. వెంకటేశ్వర స్వామి పట్ల తమ పార్టీ విధానం ఇదేనని జగన్ చెప్తున్నారా..? అని ప్రశ్నించారు. హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పేవరకు విషయాన్ని వదిలిపెట్టమని హెచ్చరించారు. జగన్ డైరెక్షన్‌లోనే వైకాపా ఎమ్మెల్సీలు స్వామి వారిని తీవ్రంగా అవమానించారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మండిపడ్డారు. జనసేన ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. వెంకటేశ్వరస్వామి చిత్ర పటాన్ని నిర్లక్ష్యంగా విసిరేయడం తేలిగ్గా తీసుకునే విషయం కాదని ధ్వజమెత్తారు. జాతి క్షమించరాని నేరానికి వైకాపా సభ్యులు, జగన్ పాల్పడ్డారని భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు దుయ్యబట్టారు. సభ వాయిదా పడగానే వెంకటేశ్వరస్వామి చిత్రపటాలను ప్లకార్డులతో పాటు విసిరేసి వెళ్లారని ఆయన ఆరోపించారు. భారతజాతికి జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

**విశాఖపట్టణం:** రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో చీపురుపల్లి మండలం చౌక్కారపాలెం గ్రామానికి చెందిన బొల్లు పైడిరాజు మృతి చెందాడు. రొయ్య పిల్లలను తీసుకు రావడం కోసం బొల్లు పైడిరాజు (35) సరకు రవాణా వాహనంలో కాకినాడ జిల్లా వేమవరం వెళ్లారు. అక్కడ సరకు ఎక్కించుకొని తిరుగుముఖం పట్టారు. శుక్రవారం వేకువజామున అనకాపల్లి జిల్లా నక్కపల్లి టోల్ ప్లాజా సమీపంలో వాహన టైర్లలో గాలిని చెక్ చేయడానికి ఆపారు. వాహన చోదకుడు పైడిరాజు గాలిని చెక్ చేస్తుండగా వెనక నుంచి వచ్చిన బొలోరో వాహనం ఢీ కొట్టింది. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అంబులెన్సులో నక్కపల్లి ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం అనకాపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఆసుపత్రికి అంబులెన్సులో తరలిస్తుండగా మార్గమధ్యంలో పైడిరాజు మృతి చెందాడు. మృతునికి భార్య, ఓ కుమార్తె,ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇకపోతే పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి శివారున కారు బోల్తా పడిన ఘటనలో మహిళ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండపల్లికి చెందిన బీరబోయిన వరప్రసాద్, భార్య సీతారత్నం దంపతులు మరో ముగ్గురు కుటుంబ సభ్యులతో కలిసి కారులో గురువారం అన్నవరంలో జరిగిన వివాహ వేడుకకు వెళ్లారు. తిరిగి వస్తుండగా శుక్రవారం ఉదయం జడ్డంగి శివారున కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో సీతారత్నం (32) మృతిచెందగా మిగిలిన వారికి గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గాయపడిన వారు జడ్డంగి పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నారు.

## ట్రంప్ నిర్ణయాలపై విమర్శల

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై ఇండో-అమెరికన్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ట్రంప్ తీసుకుంటున్న చర్యలు మింగుడు పడడం లేదు. ఇప్పటికే అమెరికాలో ఆ దేశస్తులు రోడ్డెకకి నిరసనలు తెలిపారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను నిర్వహిస్తున్న తీరును 55 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. కార్నెగి ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ విడుదల చేసిన '2026 ఇండియన్ అమెరికన్ ఆటిట్యూడ్ సర్వే'లో ఈ విషయం వెల్లడైంది.యూగవ్ భాగస్వామ్యంతో నవంబర్ 25, 2025 నుంచి జనవరి 6, 2026 మధ్యలో ఈ సర్వే జరిగింది. ఇందులో వెయ్యి మంది ఇండియన్ అమెరికన్లు పాల్గొన్నారు. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో ట్రంప్ (ఆనీనిజీటె ÷ుసబీపూ) విధానాలను 55 శాతం మంది వ్యతిరేకించారు. వాణిజ్యం, వ్యూహాత్మక సహకారంలో నెలకొన్న విభేదాలు క్వాడ్ కూటమని, ఇండో-పసిఫిక్ లక్ష్యాలను దెబ్బతీశాయని వారు పేర్కొన్నారు. 25 శాతం మంది మాత్రం ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేదు. మరో 20 శాతం మంది ఆమోదించడం గమనార్హం. మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌కు ఈ ఆమోదరేటు 48 శాతంగా ఉండటం గమనార్హం.

## ఎప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

**హైదరాబాద్:** ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ఎస్‌ఐఆ÷-కు సంబంధించి సన్నాహకాలను వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శిక్షణ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సీఈవో కార్యాలయం నుంచి మెదక్, మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల సహాయ ఎన్నికల నమోదు అధికారులకు ఆన్‌లైన్ శిక్షణ నిర్వహించారు.మొత్తం 195 మంది ఏఈఆర్‌ఓలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఓటరు జాబితాల తయారీ, నవీకరణ, నిర్వహణ అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాల్లో చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం, వివరాల సవరణ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.÷ూబోయే ఎస్‌ఐఆర్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సన్నాహకాలను సమయానికి పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఓటరు జాబితాల స్వచ్ఛతను కాపాడటంలో ఏఈఆర్‌ఓల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. న్నికల పక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు దోహదం చేస్తాయని అధికారులు తెలిపారు.

## పోలీస్ క్రీడలు ప్రారంభించిన మంత్రి అనిత

**అమరావతి:** అమరావతిలోని మంగళగిరి 6వ బెటాలియన్ ఏపీఎస్పీ వేదికగా జరిగిన రెండవ ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ టోర్నమెంట్‌ను ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా భద్రత కోసం 24 గంటలు శ్రమించే మన పోలీసు సోదరులకు మానసిక ఉల్లాసం మరియు ఐక్యతను పెంపొందించడానికి ఇటువంటి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సుమారు 6 రాష్ట్రాల నుండి వచ్చిన 10 జట్లకు శుభాకాంక్షలు తెలుపుతూ.. క్రీడల్లో గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## తిరుమలకు నెయ్యి సరఫరాపై వైసిపి వాయిదా తీర్మానం

**అమరావతి:** మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. తిరుపతి లడ్డూ ప్రసాద అంశం, హెరిటేజ్ సంస్థకి అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ, టీటీడీకి నెయ్యి సరఫరా చేయడంపై సభలో చర్చించాలని కోరుతూ వాయిదా తీర్మానం చేశారు. శాసనమండలికి ర్యాలీ వచ్చిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు.. భోలే బాబా.. చంద్రబాబా.. చంద్రబాబా.. ఆలీబాబా అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. ఇందాపూర్, హెరిటేజ్ లింకులపై చర్చించాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది.

## ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు

**న్యూఢిల్లీ:** ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు వచ్చాయి. ప్రధానంగా కాంగ్రెస్‌లో దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ చాలా బాగా జరిగిందంటూ కొనియాడారు. పెద్ద కార్యక్రమాల్లో కొన్ని అవాంతరాలు జరుగుతుంటాయని.. అయినా కూడా కేంద్రం చాలా బాగా నిర్వహించిందని మెచ్చుకున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఏఐ సమ్మిట్‌ను విమర్శించారు. 'అస్తవ్యస్తమైన ప్రజా సంబంధాల ప్రదర్శన' అని అభివర్ణించారు. చైనా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా తీవ్రంగా తప్పుపట్టారు. ఫిబ్రవరి 17న జరిగిన శిఖరాగ్ర సమావేశాల ప్రారంభ రోజున పొడవైన క్యూలు, భారీ జనసమూహం, లాజిస్టికల్ సమస్యలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. భద్రతా సిబ్బంది నుంచి స్పష్టమైన సూచనలు లేకుండానే గేట్లు మూసేశారని సందర్శకులు తెలిపారు. పెద్ద ఎత్తున వార్తలు హల్‌చల్ చేశాయి. అలాగే గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం వివాదానికి దారితీసింది. 'ఓరియన్' అనే రోబోటిక్ కుక్కపై విమర్శలు రావడంతో ఆ విశ్వవిద్యాలయాన్ని ఎక్స్‌పో స్థలాన్ని ఖాళీ చేయమని కోరారు. ఇదిలా ఉంటే ఏఐ సమ్మిట్ నిర్వహణను రాహుల్ గాంధీ తప్పుపడితే.. శశిథరూర్ మాత్రం అభినందించారు. శిఖరాగ్ర సమావేశానికి వెళ్లే అవకాశం నాకు లభించకపోయినా శుక్రవారం నేను ఇక్కడ మాట్లాడుతున్నాను. నాకు అర్థమైనంత వరకు మొదటి రెండు రోజులు చాలా బాగా గడిచాయి. కొన్ని లోపాలు, కొన్ని సంస్థాగత విషయాలు ఉన్నాయి. ఇవి ఒక పెద్ద కార్యక్రమంలో జరుగుతాయని శశిథరూర్ తెలిపారు. ఇటీవలే శశిథరూర్‌తో కాంగ్రెస్ పెద్దలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలపై చర్చించారు. కేరళ ఎన్నికల వేళ ఇదో శుభపరిణామంగా భావించారు. మళ్లీ ఇంతలో ఏమైందో ఏమో తెలియదు గానీ.. మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని శశిథరూర్ ప్రశంసించారు.

## సీఎం కప్ - 2025 సెకండ్ ఎడిషన్ ప్రారంభం

**హైదరాబాద్:** సీఎం కప్ - 2025 సెకండ్ ఎడిషన్ అట్టహాసంగా ప్రారంభంఅయ్యింది. మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి, క్రీడా శాఖ అధికారులు ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణలోని 33 జిల్లాల నుంచి వివిధ స్కూల్స్, కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థుల మార్చ్ తో మంత్రి వాకిటి శ్రీహరి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా లేజర్ షో, శివమణి ప్రదర్శన ఆకట్టుకున్నాయి. సీఎం కప్ 2025 సెకండ్ ఎడిషన్ ను ప్రారంభిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. రాష్ట్రాన్ని క్రీడల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చారన్నారు. ఆటల్లో క్రమశిక్షణ ఉంటేనే విజయం సాధ్యం అన్నారు. అంతర్జాతీయ పోటీల్లో క్రమశిక్షణ లేకపోవడం వల్లనే విజయాలు సాధించలేకపోతున్నాం అన్నారు. క్రీడల్లో స్వార్థం, నైపుణ్యం ఉంటేనే రాణిస్తాం. బాల్యంలో ఒక లక్ష్యం పెట్టుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుంది. ప్రతి క్రీడాకారుడు ఆటల మీద దృష్టి సారించాలి. ఆడాలనే కసి ఉంటేనే దేశం తరపున ఆడే అవకాశం వస్తుంది. ఆటలో లీనమై, అదే ప్రపంచం అనుకోని ముందుకు నడవండి అప్పుడే జీవితం బాగుటుంది. గత ప్రభుత్వాలు ఆటలను పట్టించుకోలేదు. తెలంగాణ అంతటా క్రీడా స్ఫూర్తి నింపాలని ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని వివరించారు. ఆటలను టైం పాస్ గా కాకుండా విజయం సాధించే దిశగా అడుగులు వేయండి.దేశం, రాష్ట్రం తరుపున ఆడాలనే స్ఫూర్తి ఉండాలని సూచించారు. ఇకపోతే సీఎం కప్ -2026 సెకండ్ ఎడిషన్ కార్యక్రమం సందర్భంగా నేషనల్ మాస్టర్స్ అ÷-లథెట్స్ అసోసియేషన్ కు సంబంధించిన వివిధ విభాగాల్లో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి మెడల్స్ సాధించిన అథ్లెట్స్ ను క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభినందించారు. వివిధ అలథెట్స్ లో మెడల్స్ సాధించి భారత, తెలంగాణ

## భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

**న్యూఢిల్లీ:** అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు సమీప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ - ఏఐ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు.. క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న కృత్రిమ మేథస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరుగుతున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం చంద్రబాబు హాజరై.. తన అభిప్రాయాలను పంచుకు న్నారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి పాల్గొన్నారు. సమీప భవిష్యత్‌లో అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందని చెప్పుకొచ్చారు. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని.. దేశం దాన్ని సాధించి తీరుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందనే విశ్వాసం తమకు ఉందని చెప్పుకొచ్చారు.



రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో సత్తా చాటిన ఉర్కొండ మండల బొమ్మరాశిపల్లి విద్యార్థి తులసిధర్

## అభినందించిన బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

**కల్వకుర్తి ఫిబ్రవరి 20 (అక్షర గళం ):**

హైదరాబాద్ లోని దోమలగూడ ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఈనెల 17న సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలం బొమ్మరాశిపల్లి కు చెందిన తులసీధర్ ఫ్రాగ్ జంప్ అండర్ 14 విభాగంలో పాల్గొని మొదటి స్థానంలో గెలుపొందాడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి మాట్లాడుతు విద్యార్థులు తమ శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం వల్ల ప్రతి ఒక్కరు విరిని ఆదర్శంగా నిలుస్తున్నారని తేలియాజేయడం జరిగింది.ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రతిభ కనబరచాలని తేలియజెసారు.ఈ కార్యక్రమశీలో ఉప సర్పంచ్ తిరుపతి,విజయ్ లు పాల్గోనడం జరిగింది.

# సోషల్ మీడియాలో హద్దు మీరితే జైలే

## ఎస్ఐ వెంకటేష్

**ఆమనగల్లు, ఫిబ్రవరి 20 (అక్షర గళం):**




సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమనగల్లు ఎస్ఐ వెంకటేష్ హెచ్చరించారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టకూడదన్నారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా వ్యవహరిఁచకూడదన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించ వద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారు అని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్‌లను ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. కాబట్టి, సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించు కోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని సూచించారు.



మృతుని కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందజేట

**కల్వకుర్తి ఫిబ్రవరి 20 (అక్షర గళం):**

కల్వకుర్తి నియోజకవర్గం వెల్దాం మండల పరిధిలోని మర్రిగుంత తండా గ్రామానికి జరుపుల శంకర్ నాయక్ గురువారం గుండెపోటుతో మృతి చెందాడు ఈ విషయాన్ని మర్రిగుంత తాండ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇస్లావత్ వీ జేశ్ నాయక్ ద్వారా సమాచారం తెలుసుకున్న ఉప్పర చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చర్మ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజ్జేష్ నాయక్ శక్రు జైపాల్ నాయక్ చందర్ గోపి రాజు చందు దావు వెంకట్ రామ్ దేవేందర్ శ్రీకాంత్ బోడియా గ్రామ తదితరులు ఉన్నారు.




# పాఠశాలకు మైక్ సెట్ వితరణ

**యాచారం, అక్షరగళం :-**

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులైన 1985 - 1986 బ్యాచ్ కి చెందిన వారంతా తమ చదువుకున్న పాఠశాలకు మైక్ సెట్ ఇవ్వాలని ఇటీవల నిర్వహించుకున్న పూర్వ విద్యార్థులు సమ్మేళనం కార్యక్రమంలో చేర్చించుకొని శుక్రవారం ప్రధానోపాధ్యాయులు సమక్షంలో మైక్ సెట్ ను పాఠశాలకు అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

## భూతగాదాల్లో కాంగ్రెస్ నేత దారుణ హత్య

**సిద్దిపేట:** సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ నాయకుడు దారుణ హత్యకు గురయ్యారు. భూ తగాదాల నేపథ్యంలో బాల్‌రెడ్డి (50) అనే వ్యక్తిని దాయాదులు హత్య చేశారు. దుబ్బాక పురపాలికలోని చెల్లాపూర్ వార్డు శివారులో శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకుంది. సిద్దిపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చెల్లాపూర్ వార్డుకు చెందిన వంగ బాల్‌రెడ్డిని అదే గ్రామానికి చెందిన దాయాదులు భూ తగాదాల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం దారుణంగా గొంతు కోసి చంపారు. అనంతరం నిందితులు తల్లి, కొడుకు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయారు. పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం దుబ్బాక వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు అనంతరం హత్యకు సంబంధించిన వివరాలు తెలియజేస్తామని ఏసీపీ తెలిపారు.

## అహోబిలం అమృతవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**నంద్యాల:** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవి క్షేత్రమైన అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం అమృతవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ముఖద్వారం మండపంలో అమృతవల్లి అమ్మవారిని కొలువుంచి నవ కలశాలతో పంచామృతాభిషేకం చేశారు . పసుపు, చందనం, కర్పూరం వంటి లేపనాలు సమర్పించి ధూప దీపాలతో మంగళహారతి అందించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం మంగళగిరి పీఠంపై అమ్మవారిని ఊరేగించనున్నారు. బ్రహ్మోత్సవాలకు ముందు వచ్చే శుక్రవారం.. ఏడాది ఆఖరి శుక్రవారంగా పరిగణించి అమ్మవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకుడు తెలిపారు.

## చేబ్రలులో వేంకటేశ్వర వైభవం

**ఏలూరు:** ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలులోని కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ వార్షికోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణాన్ని కనులపండుగగా నిర్వహించారు. చేబ్రోలుకి చెందిన కూనపరారాజు మురళీకృష్ణరాజు-దుర్గాదేవి దంపతులు పీటలపై కూర్చొని కల్యాణ కత్రవు జరిపించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సర్పంచ్ రాందే లక్ష్మీ సునీత, మాజీ సర్పంచ్ రాందే రాజారావు, బొండాడ ప్రసాద్, బొమ్మిడి అప్పారావు, మంతెన ప్రకాష్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఇసుక అక్రమ రవాణాను గుర్తించిన ఎమ్మెల్యే

**మహబూబాబాద్:** నర్సింహులపేట మండలంలో ఇసుక అక్రమ రవాణాకు తెరలేపారు కొందరు వ్యక్తులు. ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ చేతిలో అడ్డంగా బుక్కయ్యారు. ఎమ్మెల్యే రామచంద్రునాయక్ కౌసల్యదేవిపల్లికి వెళ్తున్న క్రమంలో ఆకేరువాగు బ్రిడ్జి వద్ద కాన్వాయి ఆపి, ఇసుక ట్రాక్టర్లకు జారీ చేసిన కూపన్లను పరిశీలించారు. ఇసుక ఎక్కడకు తరలిస్తున్నారని ట్రాక్టర్ డ్రైవర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కూపన్ ఒక చోట ఇసుక తరలింపు మరొక చోట కు ఉండడంతో ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ తహసీల్దార్ రమేష్ బాబును పిలిపించి ఇసుక కూపన్ల జారీ రికార్డులను పరిశీలించి ఎమ్మార్వో పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సింహులపేట మండలంలో ఆకేరు వాగు పరివాహకంలో చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఎస్సై, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

## గంజాయి కేసులో వైసీపీ ఎంపీటీసీ నగేశ్ బాబు అరెస్ట్

**కాకినాడ:** గంజాయి కేసులో వైసీపీ ఎంపీటీసీ నగేశ్ బాబుని కాకినాడ జిల్లా జగ్గంపేట పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం దాకమర్రికి చెందిన ఎంపీటీసీ చెల్లూరి నగేశ్‌బాబును అరెస్ట్ చేశారు. కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో అతను పరారీలో ఉన్నాడు. 20 కేజీల గంజాయిని కారులో తరలిస్తుండగా గతేడాది సెప్టెంబర్‌లో పోలీసులు పట్టుకున్నారు. అయితే ఈ కేసులో ఏ8గా ఎంపీటీసీ నగేశ్‌బాబు ఉన్నారు. ఆ తర్వాత అతను పరారయ్యాడు. ఈరోజు ఎట్టకేలకు అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఫిరాయింపు ఎమమెల్సీలకు నోటీసులు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఫిరాయింపు ఎమ్మెల్సీలకు ఏపీ మండలి నుంచి నోటీసులు జారీ అయ్యాయి. ఫిరాయింపు ఎమ్మెల్సీలకు మండలి చైర్మన్ మోషేన్ రాజు నోటీసులు జారీ చేశారు. రాజీనామా చేసిన ఎమ్మెల్సీలు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నెల 25, 26న విచారణకు హాజరవ్వాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. ప్రలోభాలకు లోనై ఫిరాయించారనే వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు నేపథ్యంలో విచారణకు రావాలని మండలి చైర్మన్ నోటీసులు జారీ చేశారు. బల్లి కల్యాణ చక్రవర్తి, జయ మంగళ వెంకట రమణ, మర్రి రాజశేఖర్, పద్మశ్రీ, సునీతలకు నోటీసులు జారీ అయ్యాయి. వీరంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు, కానీ రాజీనామాలు చేసి టీడీపీలో చేరారు. దీనిపై మండలి చైర్మన్‌కు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు చేయగా, వారికి తాజాగా నోటీసులు జారీ చేశారు.

## స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు

**హైదరాబాద్:** స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తామని వెల్లడించారు. తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణెలి లక్ష్యం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ

# ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్‌ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్‌ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణఅలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అది నిజమైతే బీఆర్‌ఎస్‌కు మైనస్ అవుతుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు

# శ్రీవారి లడ్డూ కల్తీని కప్పిపుచ్చే యత్నం

**మండలిలో వైసిపి సభ్యుల సిగ్గుమాలిన చర్య**

**తిరుమలేశుడి ఫోటోలతో డ్రామాలు దుర్మార్గం**

**మండిపడ్డ తెలుగుదేశం ఎంపిలు**

**అమరావతి:** శ్రీవారి కల్తీ లడ్డూ వ్యవహారంలో శాసనమండలిలో వైసీపీ నేతలు వేంకటేశ్వర స్వామి ఫొటోతో శుక్రవారం ఆందోళనకు దిగారు. ఈ విషయంపై వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డిపై తెలుగుదేశం ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, సానా సతీశ్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిప్పులు చెరిగారు. వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌పై తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి చిత్రపటాలు పట్టుకుని రాజకీయం చేస్తారా అని ధ్వజమెత్తారు. శాసనమండలిలో వైసీపీ తీరు సిగ్గు సిగ్గు అని ఎద్దేవా చేశారు. 'శ్రీవారి పవిత్ర లడ్డూలో కల్తీ జరిగిందని మాజీ టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి ఒప్పుకుంటే.. కల్తీ జరగలేదని వైసీపీ నేతలు కంత్రి వేషాలు వేస్తున్నారని దెప్పిపొడిచారు. క్రీడా స్ఫూర్తి చాటే లోకేశ్‌తో.. ప్యాలెస్‌లో పబ్జీ గేమ్ ఆడుకునే జగన్ రెడ్డికి పోలికా?' అని అప్పలనాయుడు సెటైర్లు గుప్పించారు. శాసనమండలిలో వైసీపీ నేతలు ప్రవర్తించిన తీరును సభ్య సమాజం వ్యతిరేకిస్తోందని టీడీపీ ఎంపీ సానా సతీశ్ పేర్కొన్నారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి ఫొటోలను చెప్పులు వేసుకుని ప్రదర్శిస్తున్న తీరు వైసీపీ నేతల మూర్ఖత్వానికి నిదర్శనని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతల పిచ్చి పరాకాష్టకు చేరిందని విమర్శించారు. జగన్ ఆనందం కోసమే ఆ పార్టీనేతలు ఇలా చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇలాంటి తప్పులు చేస్తూ వైసీపీ నేతలు కూడా పాపాలూ చేసే పరిస్థితి కొని తెచ్చుకుంటున్నారన్నారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎవరు చెప్పులు వేసుకుని రాలేదని చెప్పడం ఆశ్చర్యంగా ఉందని ఎంపీ సతీశ్ విమర్శించారు. సభ్య సమాజమంతా వైసీపీకి బుద్ధి చెప్పే సమయం వస్తుందని సానా సతీశ్ హెచ్చరించారు. లోకేశ్ క్రికెట్ చూడటానికి వెళ్తే జగన్‌కు వచ్చిన ఇబ్బందేమిటని ప్రశ్నించారు. లోకేశ్‌ను చూసి జగన్ రెడ్డికి జలసీ, కుళ్లు అని ఎద్దేవా చేశారు. జగన్ ఎక్కడికైనా వెళ్లాలంటే కోర్టు పర్మిషన్ తీసుకుని వెళ్లాలని విమర్శించారు. టీవీలో క్రికెట్ చూడాలని జగన్‌కు రాసిపెట్టి ఉందని.. ఆయన నేరస్థుడు కాబట్టి బయటకు వెళ్లి క్రికెట్ చూడలేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. ఇతర దేశాలకు వెళ్లాలంటే జగన్ రెడ్డి న్యాయస్థానం నుంచి అనుమతి పొందాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. టీటీడీ లడ్డూ అంశాన్ని డైవర్ట్ చేయడానికి హెరిటేజ్‌కు ముడిపెట్టారని ధ్వజమెత్తారు. జగన్ అండ్ కోను దేవుడు శిక్షిస్తారని.. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 11 మంది సభ్యులు కూడా మిగలరని సానా సతీశ్ సెటైర్లు వేశారు. శ్రీవారి కల్తీ లడ్డూ వ్యవహారంపై టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పన్న ఎవరి పీఏనో అందరికీ తెలుసని, ఆయనకు సహాయం చేయమని జగన్‌మోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి గతంలో తనకు చెప్పారని అన్నారు. సహాయం చేసినందుకు ఆ నింద తనపై పడిందన్నారు. అప్పన్న ఎవరి పీఏనో దేశమంతా తెలుసునని ఎంపీ పేర్కొన్నారు.

## చెప్పులు, షూస్‌తో వెళ్లారు..చూడండి

**అమరావతి:** ఏపీ శాసనమండలిలో వైసీపీ సభ్యులు వేంకటేశ్వరుడి ఫొటోలు, ప్లకార్డులతో నిరసనకు దిగడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చెప్పులు, బూట్లతో దేవుడిని అవమానించారంటూ కూటమి సభ్యులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోతో తాము సభలోకి వెళ్లినట్లు ఒక్క ఫొటో, వీడియో చూపించినా ఎమ్మెల్సీగా రాజీనామా చేస్తానంటూ వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు సవాల్ విసిరారు. ఈ ఛాలెంజ్‌పై వెంటనే స్పందించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి.. వైసీపీ సభ్యులు మండలిలో చెప్పులతో ఉన్న వీడియోను బయటపెట్టారు. ఎమ్మెల్సీగా రాజీనామా చేయాలని మాధవరావును మంత్రి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ.. వేంకటేశ్వరస్వామి ఫొటోలను.. ప్లకార్డుల తరహాలో వాడటం దుర్మార్గమని మండిపడ్డారు. స్వామి వారి ఫొటోను ఒకరు తలకిందులుగా పట్టుకున్నారని.. ఇంకొకరు నిరసన అవ్వగానే టేబుల్‌పై పడేశారని విమర్శించారు. దేనికోసం డిమాండ్ చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. వికృత చేష్టలతో స్వామి వారిని అవమానించిన తీరు.. మనసును కలచివేసేలా ఉందన్నారు. దేవుడి పట్ల భయం - భక్తి లేకుండా ప్రవర్తిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేసిన తమ నాయకుడికి సన్మానం చేయాల్సింది పోయి.. నిందిస్తారా అంటూ వైసీపీ నేతలు మైండ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. 5 కోట్ల మంది ప్రజలకు జగన్, వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పి తీరాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి డిమాండ్ చేశారు.

## జీవన్ రెడ్డి మర్యాదకు భంగం కలిగించకండి

**హైదరాబాద్:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ కష్ట కాలంలో పార్టీతో ఉన్న జీవన్ రెడ్డికి గౌరవం ఇచ్చే విధంగా పార్టీ హైకమాండ్ చొరవ తీసుకోవాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు.జగ్గారెడ్డి తాజాగా మాట్లాడుతూ..'కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా నా వ్యక్తిగత అభిప్రాయాన్ని రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు మీడియా ద్వారా తెలియజేస్తున్నా. జీవన్ రెడ్డికి ఎంపీ, ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయారు. కాంగ్రెస్ పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పార్టీలోనే ఉన్నాడు. రాజకీయంగా జీవన్ రెడ్డికి ఎన్నో ఆఫర్లు వచ్చినా కాంగ్రెస్‌తోనే ఉన్నారు. కష్ట కాలంలో పార్టీలో ఉన్న జీవన్ రెడ్డికి అవమానం జరగకుండా కాంగ్రెస్ పెద్దలు చొరవ చూపాలి. జీవన్ రెడ్డికి గౌరవం వచ్చే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారిని కోరుతున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. దీంతో, జీవన్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఫుడ్ పాయిజన్ అయిందని జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులు వెల్లడించారు. నిమ్స్‌లో చికిత్స అందిస్తున్నట్టు సమాచారం.

## డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో తాత్సారం

**న్యూఢిల్లీ:** వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో జరుగుతన్న జాప్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సమగ్ర దర్యాప్తు చేస్తారా లేక..కేసును సిబిఐకి అప్పగించమంటారా అని నిలదీసింది. ఈ కేసులో దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ఈకేసును విచారించింది. నవంబర్ 18లోపు విచారణ పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. ఆనాడు ఎమ్మెల్సీ అనంతబాబుతో పోలీసులు కుమ్మక్కయ్యారని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. డిఫాల్ట్ బెయిల్ వచ్చేలోగా ఛార్జిషీట్ దాఖలు చేశారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అప్పట్లో తప్పుచేసిన పోలీసులపై ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించింది. డీజీపీ, ఎస్పీలు ఏం చేస్తున్నారని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం నిలదీసింది. కేసు ట్రయల్ కోసం హైకోర్టు సీనియర్ న్యాయాధికారిని నియమించాలని ఆదేశించింది. రోజువారీ విచారణ జరిగేలా చూడాలని పేర్కొంది. మార్చి 31లోపు ప్రత్యేక జ్యుడిషియల్ అధికారిని నియమించాలని హైకోర్టుకు సూచించింది. హైకోర్టు ఈ కేసులో జోక్యం చేసుకుని అడ్డంకులు సృష్టించవద్దని పేర్కొంది. నిందితుడితో పోలీసులు ఇప్పటికీ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నట్లుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తదుపరి దర్యాప్తు చేయడం రాకపోతే సీబీఐకి కేసును అప్పగించాల్సి వస్తుందని సీజేఐ హెచ్చరించారు.

# బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

**పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం**

**వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం**

**హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ పక్రియ పర్యవేక్షణ**

**సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం**

**న్యూఢిల్లీ:** ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరసర్ప నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ పక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొనసాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ పక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యాంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్ఐఆర్ పక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా ఈ పక్రియ కోసం నియమించాలని, అసాధారణ పరిస్థితుల కారణంగా అసాధారణ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్లు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు వేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం. అయితే కమ్యూనికేషన్ విషయంలో వ్యవహరించే తీరు ఇదేనా? ఫిబ్రవరి 9వ తేదీ ఆదేశాలకు ఫిబ్రవరి 17న స్పందించారు. 8,500 ఆఫీసర్లను పంపామంటారు. మేము మైక్రో అబ్జర్వర్లం కాదు. ఈ వ్యవహారం మాకు తీవ్ర అంసతృప్తిని కలిగిస్తోంది. రాష్ట్రాలు సహకరిస్తాయని మేము భావిస్తాం. మాకు ప్రైవేటు వివరణలు అవసరం లేదని సీజేఐ అన్నారు. ఎస్ఐఆర్‌పై జరుపుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల ఢిల్లీకి తీసుకువెళ్లారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులతో సమావేశానంతరం బహిరంగంగానే ఆమె హెచ్చరికలు చేశారు. ఎన్నికల కమిషన్ ముందు లక్షలాది మంది బాధితులను పెరేడ్ చేయిస్తామన్నారు. మమతా బెనర్జీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఈసీ మండిపడింది. ఎన్నికల అధికారులు ఎంతో సంయమనంతో గౌరవంతో ఆమెతో మాట్లాడినట్టు తెలిపింది. అయితే బెంగాల్ ఓటర్ల జాబితా క్లీనప్ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి మినహాయించారని మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన అస్సాంలో ఎందుకు ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించలేదని నిలదీశారు.

# హిందూపురంలో బాలయ్యకు నివాసం

**హిందూపురం:** హిందూపురం శాసన సభ్యులు, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ సొంతింటి కల నెరవేర్చుకుంటున్నారు. శుక్రవారం సతీమణి వసుంధర దేవితో కలిసి ఎమ్మెల్యే బాలకృష్ణ సొంతింటి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. హిందూపురంలో హ్యాట్రిక్ విజయంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణ ఇన్ని రోజులు ఇక్కడ అద్దె ఇంట్లోనే ఉంటున్నారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురంలో ఓ ఇంటి వాడవుతున్నారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా గెలిచిన ఎమ్మెల్యే బాలకృష్ణ.. నియోజకవర్గ పర్యటనకు హైదరాబాద్ నుంచి వచ్చి వెళుతుంటారు. అయినా నియోజకవర్గ ప్రజలు కానీ, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే బాలకృష్ణ ఎప్పుడు హిందూపురం వచ్చిన అంతే ఉత్సాహంతో ఉంటున్నారు. ఇటీవల ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణపై సంచలన ఆరోపణ చేశారు. హైదరాబాదులో ఉండే బాలకృష్ణ, హిందూపురంలో పరిపాలిస్తున్నారంటూ విమర్శించారు. వారు చేసిన కామెంట్స్ హిందూపురంలో ప్రకంపనలు పుట్టించాయి. ప్రత్యర్థులకు హిందూపురంలో తాను స్థానికుడిని కాదు అని చేస్తున్న వ్యాఖ్యలకు.. అవకాశం ఇవ్వకూడదని ఎమ్మెల్యే బాలకృష్ణ నిర్ణయించుకున్నారు. దీంతో హిందూపురం పట్టణంలో సొంతింటి నిర్మాణానికి సిద్ధమయ్యారు. హిందూపురం సమీపంలోని వన్నమ్మ కాలనీలో సర్వే నెంబర్ 445లో 81 సెంట్ల భూమిని ఎమ్మెల్యే బాలకృష్ణ కొనుగోలు చేశారు. ఆ స్థలంలో మూడంతస్తుల భవనంతో పాటు.. స్విమ్మింగ్ పూల్, ఆహ్లాదకరమైన ఉద్యానవనం,

